**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 91 | మంగళవారం, అక్టోబర్ 29, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2

# నిర్ణయాలన్నీ కేసీఆర్‌వే

**కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరైన మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు**

**కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల స్థలాల ఎంపిక ఆయనదే**

**నీటిని నిల్వ చేయాలన్నదీ మాజీ ముఖ్యమంత్రే.. హై పవర్ కమిటీ సమావేశాల్లోనే నిర్ణయాలు**

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌తో మాజీ ఈఎన్సీ.. సంబంధిత పత్రాలు అందజేసిన నల్లా వెంకటేశ్వర్లు**

**అంచనాలు, సవరణలకూ కేసీఆరే ఆమోదం తెలిపారని వెల్లడి**






హైదరాబాద్, అక్టోబరు 28 : కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నిర్మించడానికి స్థలాలను ఎంపిక చేయడంబీ బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడంబీ ఆ నిల్వలను పెంచడం వంటి కీలక నిర్ణయాలన్నిటినీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆరే తీసుకున్నారని రామగుండం మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ మేరకు తగిన ఆధారాలనుబీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన సమావేశ పత్రాలను జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌కు సమర్పించారు. కాళేశ్వరం బ్యారేజీలపై విచారణలో భాగంగా సోమవారం ఆయన మరోసారి కమిషన్ ఎదుట క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరయ్యారు. ఇంతకుముందు కమిషన్ అడిగిన 16 ప్రశ్నలకు సంబంధించి తాను ఇచ్చిన జవాబులకు అనుగుణంగా సంబంధిత పత్రాలను అందజేశారు. డీపీఆర్ తయారీ బాధ్యతను వ్యాప్కోస్‌కు అప్పగించాలని ఆదేశించింది ఎవరు? ఆ డీపీఆర్‌లకు ఎవరు ఆమోదం తెలిపారు!? బ్యారేజీలను ఫలానా ప్రాంతాల్లోనే కట్టాలని ఆదేశాలు ఇచ్చింది ఎవరు? అని కమిషన్ గత విచారణలో ప్రశ్నించగా.. మాజీ సీఎం కేసీఆరేనని చెప్పిన ఆయన.. ఇప్పుడు అందుకు సంబంధించిన పత్రాలను అందించారు. అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశాలతోనే హై పవర్ కమిటీ (హెచ్‌పీసీ) ఏర్పాటైందని, ఆ కమిటీ సమావేశంలోనే ఫలానా ప్రాంతాల్లో బ్యారేజీలు కట్టాలంటూ నిర్ణయం తీసుకున్నారని చెబుతూ.. హెచ్‌పీసీ సమావేశం తాలూకు మినిట్స్‌ను అందించారు. అలాగే, బ్యారేజీల

(మిగతా 2వ పేజీలో)

# ఎమ్మార్పీ ఉల్లంఘనకు 5 లక్షల జరిమానా



**రెండోసారి చేస్తే.. లైసెన్స్ రద్దు**

**బెల్టు షాపులు పెట్టినా అవే చర్యలు**

**మద్యం వ్యాపారంపై సీఎం ఆదేశాలు**

**పక్క రాష్ట్రాలకు**

**ఇసుక వెళ్లకూడదు: బాబు**

అమరావతి, అక్టోబరు 28 : 'ఎమ్మార్పీకి మించి మద్యం విక్రయిస్తే రూ.5 లక్షలు జరిమానా విధించా లి. రెండోసారి ఉల్లంఘనకు పాల్పడితే లైసెన్స్ రద్దు చేయా లి' అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో మద్యం, ఇసుకపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. 'బెల్టు షాపులు ఎక్కడా ఉండకూడదు. బెల్టులకు మద్యం సరఫరా చేసే లైసెన్సీలకు మొదటిసారి రూ.5 లక్షలు జరిమానా విధించాలి. రెండోసారి పట్టుబడితే లైసెన్స్ రద్దు చేయాలి. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ పై కఠినంగా వ్యవహరించాలి. ప్రతి మద్యం షాపులో సీసీ కెమేరాలు ఉండాలి. ఫిర్యాదుల కోసం ఒక టోల్ ఫ్రీ నంబ రు ఏర్పాటు చేయాలి. షాపులో ధరల పట్టిక ప్రదర్శించాలి. అలాగే ఇసుక పొరుగు రాష్ట్రాలకు ఒక్క లారీ ఇసుక వెళ్లకూడదు. ఇసుకలో ఎక్కడైనా అక్రమాలు జరిగితే సంబంధి త అధికారులే తొలి బాధ్యులు అవుతారు' అని అన్నారు.



## నేతలు,జడ్జీలు కలవడం మామూలే

**::: సీజేఐ జస్టిస్ చంద్రచూడ్**



## బుచ్చమ్మది.. రేవంత్ చేసిన హత్య

**సీఎం, హైడ్రాపై కేసు పెట్టాలి: కేటీఆర్**

# 2 రోజుల సమయం ఇవ్వండి

**ఆలోపు రాజ్ పాకాల పోలీసుల ఎదుట హాజరు కావాలి**

**విచారణకు సహకరించకపోతే చర్యలు తీసుకోవచ్చు: హైకోర్టు**

**ఫాంహౌస్ కేసులో ఆదేశాలు కేటీఆర్ బావమరిదిని కాబట్టే టార్గెట్ చేశారు: రాజ్ పాకాల**

**సహకరించకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చు.. జన్వాడ ఫాంహౌస్ పార్టీ కేసులో హైకోర్టు ఆదేశాలు**





హైదరాబాద్, అక్టోబరు 28 : జన్వాడ ఫాంహౌస్ పార్టీ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ పాకాలకు హైకోర్టులో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో పోలీసుల ఎదుట హాజరయ్యేందుకు రాజ్ పాకాల అలియాస్ పాకాల రాజేంద్రప్రసాద్‌కు న్యాయస్థానం రెండు రోజుల సమయం ఇచ్చింది. రెండు రోజుల తర్వాత పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది. పోలీసుల ఎదుట హాజరై కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు అందజేసి దర్యాప్తునకు సహకరించాలని తెలిపింది. ఫాంహౌస్ పార్టీ కేసులో పోలీసులు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, తన వ్యక్తిగత స్వేచ్ఛలో జోక్యం చేసుకోకుండా అడ్డుకోవాలని, బీఎన్‌ఎసఎస సెక్షన్ 35 ప్రకారం ముందస్తు నోటీసు ఇచ్చేలా ఆదేశించాలని, కేసు దర్యాప్తుపై స్టే విధించాలని కోరుతూ రాజ్ పాకాల హైకోర్టులో లంచ్ మోషన్ రూపంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మయూర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. "కేటీఆర్ కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకున్నారు. పిటిషనర్ కేటీఆర్ బావమరిది కాబట్టి రాజకీయ కక్ష సాధింపు, దురుద్దేశంతో తప్పుడు కేసులో ఇరికించి వేధించాలని చూస్తున్నారు. ఇంట్లో జరిగే వేడుకలపై దాడులు చేస్తారా? అక్కడ ఉండే ఉద్యోగికి పాజిటివ్ వస్తే పిటిషనర్‌ను ఎలా నిందితుడిగా చేరుస్తారు? నూతన గృహప్రవేశం సందర్భంగా వేడుకలు చేసుకోరా? ఉదయం 9.30 గంటలకు నోటీసు ఇచ్చి 11 గంటలకు హాజరు కావాలంటే ఎలా? ఇటీవల ఒక మంత్రి కేటీఆర్‌పై తీవ్ర పదజాలంతో పరువునష్టం కలిగేలా వ్యాఖ్యలు చేశారు. మరో మంత్రి దీపావళిలోపు రాజకీయ బాంబులు పేలతాయని వ్యాఖ్యానించారు. రాజకీయ కక్షలో భాగంగానే గృహప్రవేశ వేడుకలపై దాడులు చేశారు. రాత్రి సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా

(మిగతా 2వ పేజీలో)



# ఈవీల తయారీకి అనంత అనుకూలం

**పరిశ్రమలకు సంపూర్ణ సహకారం**

**ఏపీకి రండి.. పెట్టుబడులు పెట్టండి**

**టెస్లా కంపెనీకి మంత్రి లోకేశ్ ఆహ్వానం**

**టెస్లా సీఎఫ్‌ఓ వైభవ్, పెరోట్ ఛైర్మన్‌తో భేటీ**

**స్మార్ట్ సిటీలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలని పిలుపు**

అమరావతి, అక్టోబరు 28 : ఎలక్ట్రానిక్ వెహికల్స్(ఈవీ) పరిశ్రమకు అనంతపురం జిల్లా వ్యూహాత్మక ప్రదేశమని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాలని దిగ్గజ సంస్థ టెస్లాను ఐటీ, మానవవనరుల శాఖ మంత్రి లోకేశ్ ఆహ్వానించారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన సోమవారం పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆస్టిన్ నగరంలోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని లోకేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఈవీల తయారీ రంగంలో దిగ్గజ సంస్థగా ఉన్న టెస్లా చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్(సీఎఫఓ) వైభవ్ తనేజాతో భేటీ అయ్యారు. టెస్లా తన యూనిట్‌ను ఏపీలో స్థాపించే అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలు, అమరావతి నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై మంత్రి వివరించారు. ఈవీ తయారీ, బ్యాటరీ ఉత్పత్తుల యూనిట్ల స్థాపనకు అనంతపురం వ్యూహాత్మక కేంద్రమని

(మిగతా 2వ పేజీలో)

# బుచ్చమ్మది.. రేవంత్ చేసిన హత్య

## సీఎం, హైడ్రాపై కేసు పెట్టాలి: కేటీఆర్



హైదరాబాద్, అక్టోబరు 28 : "హైడ్రా ఎక్కడ తన ఇల్లు కూల్చివేస్తుందో అని మూడు రోజులపాటు ఆందోళన చెందిన బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. ఇది ముమ్మాటికీ హైడ్రా అనే అరాచక సంస్థ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి చేయించిన హత్య. రేవంత్, హైడ్రాపై హత్య కేసు నమోదు చేయాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రాను బ్లాక్ మెయిల్ సంస్థగా మార్చి, పేదల ఇళ్లను కూల్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భయానక వాతావరణం సృష్టిస్తోందన్నారు. కూకట్‌పల్లిలో ఆత్మహత్యకు పాల్పడిన బుచ్చమ్మ కుటుంబాన్ని సోమవారం కేటీఆర్ పరామర్శించారు. బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు వైద్య సాయం అందించేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. బుచ్చమ్మ భర్తకు రూ.50 వేలు అందించారు. అదేవిధంగా మాదాపూర్‌లోని సున్నం చెరువులో హైడ్రా అధికారులు కూల్చివేసిన ఇళ్ల బాధితులను కేటీఆర్ పరామర్శించారు. ఇల్లు కోల్పోయిన చిన్నారి వేదశ్రీతో మాట్లాడారు. చిన్నారికి స్కూల్ బ్యాగ్, పుస్తకాలు, ఆర్థికసాయం అందజేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు. సీఎం సోదరుడి ఇంటికి నోటీసులు ఇచ్చిన అధికారులు.. పేదల ఇళ్లను నేరుగా ఎలా కూలుస్తారని నిలదీశారు. ఆర్థిక మంత్రికి.. హైడ్రాకు ఏం సంబంధమని ప్రశ్నించారు. ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఐదుగురు బిల్డర్ల పేర్లు ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. కాగా, "కాంగ్రెస్ పాలనలో బంగారు తెలంగాణ బక్కచిక్కిన రాష్ట్రమైంది. నీ కాసుల కక్కుర్తి నిర్ణయాలతో రాష్ట్రం అధోగతిపాలైంది" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై ఎక్స్ వేదికగా కేటీఆర్ మండిపడ్డారు. "దసరాకే కాకుండా.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా? కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మూలుగుతున్నా.. వడ్లు కొనాలని అధికారులను ఆదేశించడం లేదు. ఇకనైనా ధాన్యం కొనుగోళ్లు చేపట్టండి" అని అన్నారు.

# 2 రోజుల సమయం ఇవ్వండి



ఎక్సైజ్ అధికారులు, ఎస్‌వోటీ పోలీసులు ఇంట్లోకి చొరబడ్డారు. బంధువులతో వేడుకల్లో ఉండగా నార్కోటిక్ పరీక్షల కోసం పిటిషనర్‌ను నిర్బంధించడంతోపాటు మహిళలని చూడకుండా శాంపిల్స్ కోసం ఇబ్బందులకు గురిచేశారు. ఎలాంటి డ్రగ్స్ దొరక్కపోయినా తప్పుడు కేసులు నమోదు చేశారు. ఈ అక్రమ కేసు దర్యాప్తుపై స్టే ఇవ్వడంతోపాటు అరెస్టను అడ్డుకోవాలి" అని కోరారు. ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ.. "రాజకీయ దురుద్దేశం అనేది కేవలం ఆరోపణ మాత్రమే. పోలీసులు చట్టప్రకారం వ్యవహరిస్తున్నారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చాం. హాజరవకపోతే అరెస్ట్ చేస్తామని సాధారణంగా నోటీసులో ఉంటుంది. పిటిషనర్‌ను లక్ష్యంగా చేసుకుని అరెస్ట్ చేసే ఉద్దేశం పోలీసులకు లేదు. అది కేవలం పిటిషనర్ ఆందోళన మాత్రమే. పిటిషనర్‌కు సన్నిహితుడైన మద్దూరి విజయ్‌కి కొకైన్ పాజిటివ్ వచ్చింది. అనుమతిలేని మద్యం సీసాలు లభించాయి. దర్యాప్తు ప్రారంభ దశలో ఉండగానే కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు ఇవ్వరాదు. దర్యాప్తులో ఆధారాలు లభిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. విదేశీ మద్యం, డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు సమాచారం వచ్చిన వెంటనే నిబంధనల ప్రకారం తనిఖీలు చేపట్టాం. కొకైన్ పాజిటివ్ వచ్చిన వ్యక్తి పిటిషనర్‌కు అత్యంత సన్నిహితుడు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశాం" అని పేర్కొన్నారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. "పిటిషనర్ ఇటీవలే జన్వాడకు మారినందున గృహప్రవేశ వేడుకలు నిర్వహించినట్లు చెబుతున్నారు. అతిథులకు మద్యం ఇచ్చామే తప్ప డ్రగ్స్ ఇవ్వలేదంటున్నారు. మద్దూరి విజయ్‌కి కొకైన్ పాజిటివ్ వచ్చింది కాబట్టి డ్రగ్స్ వినియోగం నేపథ్యంలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తిస్థాయి దర్యాప్తు చేయాల్సి ఉందని ఏఏజీ చెబుతున్నారు. ఈ కేసులో పోలీసులు బీఎన్ఎస 35 నోటీసును 28న (సోమవారం) పిటిషనర్‌కు అందజేశారు. ఎలాంటి సమయం ఇవ్వలేదు కాబట్టి దర్యాప్తు పారదర్శకతపై అనుమానం వ్యక్తంచేస్తున్నారు. నోటీసుకు స్పందిస్తూ దర్యాప్తుకు సహకరిస్తున్నంత వరకు పిటిషనర్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దు. పోలీసుల నోటీసుకు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్‌కు రెండురోజుల సమయం ఇవ్వాలి. న్యాయవాదితో కలిసి పిటిషనర్ పోలీసుల ఎదుట హాజరుకావచ్చు. పోలీసులు చట్టప్రకారం వ్యవహరించవచ్చు" అని పేర్కొంది. ఒకవేళ డ్రగ్స్ వినియోగించినట్లు తేలినా ఆరు నెలలే జైలుశిక్ష పడుతుంది కాబట్టి.. అలాంటి సందర్భాల్లోనూ ముందుగా నోటీసు ఇవ్వాలి కదా? అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

### శ్రవణ్‌రావు బెయిల్‌పై వివరణ కోరిన హైకోర్టు


ఫోన్‌ట్యాపింగ్ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని పేర్కొంటూ ఈ కేసులో ఏ-6గా ఉన్న శ్రవణ్‌కుమార్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని.. పోలీసులు పెట్టిన సెక్షన్లు తనకు వర్తించవని పేర్కొన్నారు. బీఆర్ఎస పార్టీలో చేరాలని తాను ఇతర పార్టీల నాయకులను కోరినట్లు తప్పుడు ఆరోపణలు చేశారని.. అయితే, ఇతర నిందితులతో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం.. బెయిల్ పిటిషన్‌లో కౌంటర్ దాఖలు చేయాలని పేర్కొంటూ పోలీసులకు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణ నవంబరు 7కు వాయిదా వేసింది.

### పబ్బుల వల్ల రోడ్డు ప్రమాదాలు

జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో పబ్బుల వల్ల భారీగా ప్రమాదాలు జరుగుతున్నాయని.. వీటిని అరికట్టాలని ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్‌కు ధర్మాసనం సూచించింది. బడాబాబుల పిల్లలు పబ్బుల్లో హంగామా చేస్తూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని, పబ్బులను నియంత్రించేలా నిబంధనలు రూపొందించాలని పేర్కొంది. జూబ్లీహిల్స్ ప్రాంతంలో దాదాపు 60 వరకు పబ్బులు ఉన్నాయని.. అక్కడ స్పెషల్ డ్రైవ్‌లు పెట్టాలని పేర్కొంది. అక్కడ రోజూ కనీసం ఒక్క ప్రమాదం అయినా జరుగుతోందని వ్యాఖ్యానించింది.

# మరో 60 విమానాలకు బాంబు బెదిరింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 28 : దేశంలో విమానాలకు బాంబు బెదిరింపులు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం 60కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. గత 15 రోజుల్లో 410 దేశీయ, అంతర్జాతీయ విమానాలకు ఉత్తుత్తి బాంబు బెదిరింపులు వచ్చాయి. వీటిలో చాలావరకు సోషల్ మీడియా ద్వారానే వచ్చాయి. సోమవారం ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలకు చెందిన చెరో 21 విమానాలకు, విస్తారాకు చెందిన 20 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. తమ సంస్థకు చెందిన పలు విమానాలకు సోమవారం సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వచ్చినట్లు ఎయిర్ ఇండియా అధికార ప్రతినిధి చెప్పారు. నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులను వెంటనే అప్రమత్తం చేసినట్లు చెప్పారు. అన్ని భద్రతా నియమాలను తుచ తప్పకుండా పాటించినట్లు వెల్లడించారు. ఇటువంటి ఉత్తుత్తి బెదిరింపులకు సంబంధించి నిబంధనల మేరకు వ్యవహరించాలని, వాటిని తొలగించాలని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను కేంద్ర ఐటీ శాఖ కోరింది.




# ఎంపీ పప్పూ యాదవ్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరిక

## సల్మాన్‌ఖాన్‌కు మద్దతిచ్చినందుకు బెదిరింపు



న్యూఢిల్లీ, అక్టోబరు 28: బిహార్‌లోని పూర్ణియాకు చెందిన ఇండిపెండెంట్ ఎంపీ పప్పూ యాదవ్‌ను గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా సభ్యుడు ఒకడు బెదిరించాడు. హీరో సల్మాన్‌ఖాన్‌కు మద్దతుగా మాట్లాడినందుకు చంపేస్తామని హెచ్చరిస్తూ ఫోన్ చేశాడు. ఈ విషయాల్లో జోక్యం చేసుకోకూడదని హెచ్చరించాడు. దాంతో పప్పూ యాదవ్ బిహార్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. సల్మాన్‌ఖాన్ మిత్రుడైన ఎన్సీపీ నాయకుడు సిది?ఖీని బిష్ణోయ్ అనుచరులు కాల్చి చంపారు. దీనిపై పప్పూ యాదవ్ ట్వీట్ చేస్తూ సల్మాన్ తరఫున తాను ఉన్నానని చెప్పారు. లారెన్స్‌ను పైసాకు పనికిరాని గ్యాంగ్‌స్టర్ అని విమర్శిస్తూ తనకు అవకాశం ఇస్తే 24 గంటల్లో ఆ ముఠాను రూపుమాపుతానంటూ బహిరంగంగా సవాలు విసిరారు. దీనిపై బిష్ణోయ్ ముఠా స్పందించింది. ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్‌లో మాట్లాడుతూ ప్రస్తుతం గుజరాత్‌లోని సబర్మతి జైలులో ఉన్న లారెన్స్ బిష్ణోయ్ అక్కడి నుంచే వ్యవహారాలు నడుపుతున్నట్టు చెప్పాడు. ఆయనపై అన్న మాటలను వెనక్కి తీసుకోవాలని, ఇందుకు అవసరమైతే 'భాయ్'తో మాట్లాడే అవకాశం కల్పిస్తానని పప్పూ యాదవ్‌కు చెప్పాడు. "మీరు 'భాయ్'కు ఓ మాట చెప్పండి. 'నేనేమీ అనలేదు...అంతా మీడియా సృష్టే' అని చెప్పండి. సాధ్యమైనంత త్వరగా సెటిల్ చేసుకోండి. 'భాయ్'తో మాట్లాడిస్తా" అని చెప్పాడు. అనంతరం పప్పూ యాదవ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. బెదిరింపు ఫోన్ కాల్‌పై ప్రశ్నించినప్పుడు 'సంబంధం లేని ప్రశ్నలు అడగొద్దని ముందే చెప్పాను కదా' అంటూ మీడియాపై చిరాకు పడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# నిర్ణయాలన్నీ కేసీఆర్‌వే

వ్యయ అంచనాలకు, సవరణ అంచనాలకు ఎవరు ఆమోదం తెలిపారని కమిషన్ అడగ్గా.. కేసీఆరేనంటూ పత్రాలు సమర్పించారు. బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయాలని, ఆ నీటి నిల్వలను కొనసాగించాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రభుత్వాధినేత అంటూ కేసీఆర్ పేరు ఎత్తకుండా జవాబు ఇచ్చారు. బ్యారేజీల్లో సీకెంట్ పైల్స్ వినియోగించాలని చెప్పిందెవరని కమిషన్ ప్రశ్నించగా.. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) సిఫారసు చేసిందంటూ ఆధారాలను అందించారు. మూడు బ్యారేజీల జియో టెక్నికల్ పరీక్షలకు సంబంధించి 14 వాల్యూమ్‌ల నివేదికలను సమర్పించారు. బ్యారేజీల వద్ద టెయిల్ వాటర్ లేకపోవడం కూడా మేడిగడ్డలో బ్లాక్%-%7 కుంగుబాటుకు కారణమని, పిల్లర్లు 18, 19, 20 దెబ్బతినడానికి ప్రధాన కారణమని గుర్తు చేశారు. బ్యారేజీల్లో 2డీ, 3డీ అధ్యయనాలు మళ్లీమళ్లీ చేయాల్సి వచ్చిందా? అని కమిషన్ ప్రశ్నించగా.. అవునని బదులిస్తూ సంబంధిత పత్రాలనూ అందించారు. 3 బ్యారేజీల్లో ఐఎస్ కోడ్ 7349:2012లోని క్లాజులన్నీ పాటించారా అని కమిషన్ ప్రశ్నించగా.. అమలు చేశామని చెప్పారు. బ్యారేజీలు దెబ్బతిన్న తర్వాత వాటిని పరిశీలించి, మరమ్మతులు చేయాలని ఆదేశాలు ఇచ్చారా అని ఆరా తీయగా.. ఇచ్చానని వెంకటేశ్వర్లు తెలిపారు.

### డిజైన్ల లోపం, ఓ అండ్ ఎం వైఫల్యమే కారణం

మేడిగడ్డలోని బ్లాక్-7 కుంగుబాటు, పలు పిల్లర్లు దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీలకు డి జైన్ల ప్రకారం నిర్మాణం చేయకపోవడం, 2019 వరదల తర్వాత బ్యారేజీల దిగువ, ఎగువ భాగాల్లో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనులు చేయకపోవడమే కారణమని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం కమిషన్‌కు నివేదిక అందించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు సహాయంగా నిపుణుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విష యం తెలిసిందే. రికార్డులను, బ్యారేజీలను పరిశీలించి ఆ కమిటీ సోమవారం తన నివేదికను కమిషన్‌కు సమర్పించింది. వరద ప్రవాహానికి అనుగుణంగా డి జైన్ జరగలేదని, డిజైన్ ఒక విధంగా ఇస్తే.. నిర్మాణం మరో విధంగా జరిగిందని, నీటిని మళ్లించడానికే బ్యారేజీలను నిర్మించారని, కానీ, నీటిని మళ్లించకుండా దీర్ఘకాలం నిల్వ చేయడంతో ఇసుక మైనింగ్ జరిగి బ్లాకు కుంగిందని వివరించింది. సీకెంట్ పైల్స్ సక్రమంగా వేయకపోవడం కూడా బ్యారేజీల వైఫల్యానికి కారణమని నివేదించినట్లు సమాచారం. ఇక ఈ దఫా క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. మంగళవారం కమిషన్ కార్యాలయానికి వచ్చిన అనంతరం సాయంత్రం జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కోల్‌కతాకు తిరిగి వెళ్లనున్నారు. తదుపరి విచారణ నవంబరులో ప్రారంభం కానుంది.

# నేతలు,జడ్జీలు కలవడం మామూలే

## ::: సీజేఐ జస్టిస్ చంద్రచూడ్

న్యూఢిల్లీ, అక్టోబరు 28: ముఖ్యమంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు తరచూ కలుసుకోవడం, మాట్లాడుకోవడం మామూలేనని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. ఆ సమయంలో న్యాయ సంబంధ విషయాల ప్రస్తావన వారి మధ్య రాదని, అటువంటి సందర్భం తనకు ఒక్కటి కూడా గుర్తు లేదని ఆయన తెలిపారు. తమ ఇంట్లో గణపతి పూజా కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానించడంపై రాజకీయ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో... ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మరికొద్ది రోజుల్లో పదవీవిరమణ చేయనున్న ఆయన ఈ వివాదంపై లోక్‌సత్తా వార్షిక సమావేశంలో స్పందించారు. "ఎందుకని రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు కలుసుకుంటారో తెలుసుకోవాలని ప్రజలకు ఉంటుంది. అయితే, న్యాయవ్యవస్థతోపాటు రాజకీయ వ్యవస్థకు కూడా పరిణతి ఉంది. న్యాయ వ్యవస్థకు అవసరమైన బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. అది న్యాయమూర్తుల కోసం కేటాయించే బడ్జెట్ కాదు. నూతన కోర్టు భవనాలు, జిల్లాల్లో న్యాయమూర్తులకు కొత్త నివాస సముదాయాల ఏర్పాటు కోసం ఆ బడ్జెట్‌ను వినియోగిస్తారు. ఇలాంటి అవసరాలు తీరాలంటే ప్రధాన న్యాయమూర్తులు, ముఖ్యమంత్రి కలిసి మాట్లాడుకోవడం అవసరం" అని ఆయన వివరించారు. "ఆగస్టు 14, జనవరి 26తో పాటు పెళ్లిళ్లు, మరణాలు.. ఇలా సందర్భం ఏదైనా సీఎం, చీఫ్‌జస్టిస్ కలుస్తుంటారు. న్యాయ సంబంధ అంశాలేవీ అక్కడ ప్రస్తావనకు రావు" అని జస్టిస్ చంద్రచూడ్ వివరించారు. కాగా, గణపతి పూజ కోసం సీజే ఇంటికి ప్రధాని వెళ్లడంపై అప్పట్లో తీవ్ర రాజకీయ దుమారం రేగింది. శివసేన(యూబీటీ), శివసేన (షిండే) పార్టీల మధ్య వివాదంపై విచారణ నుంచి జస్టిస్ చంద్రచూడ్ తప్పుకోవాలని శివసేన (యూబీటీ) డిమాండ్ చేసింది.

# ఈవీల తయారీకి అనంత అనుకూలం

వెల్లడించారు. బెంగళూరు, చెన్నై నగరాలకు సమీపంలో ఉన్న ఈ జిల్లా పెట్టుబడులు పెట్టేందుకు అనువైన ప్రదేశమని తెలిపారు.

### రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం

రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నామని, పెట్టుబడులతో రావాలని లోకేశ్ ఆహ్వానించారు. 2029 నాటికి ఏపీలో 72 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తనేజాకు వివరించారు. ఈ లక్ష్య సాధనలో టెస్లా భాగస్వామి కావాలని ఆహ్వానించారు. కియా, హీరో మోటార్స్ వంటి కంపెనీలను చంద్రబాబు రాష్ట్రానికి తీసుకొచ్చారని, ఇప్పుడు ఈవీల తయారీ, రెన్యువబుల్, గ్రీన్ ఎనర్జీ రంగాలపై దృష్టి సారించారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సౌరశక్తి నిల్వ వ్యవస్థలు, ముఖ్యంగా స్మార్ట్ సిటీలు, సోలార్ ప్యానల్స్ ఏర్పాటు ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలని టెస్లాను ఆహ్వానించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌ల అమలులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ పార్కులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి వెంట సీఎంఓ కార్యదర్శి కార్తికేయ మిశ్రా, సాయికాంత్‌వర్మ ఉన్నారు.

### ఏవియేషన్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టండి

పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవల్‌పమెంట్ ఛైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తో డల్లాసలో లోకేశ్ భేటీ అయ్యారు. రియల్ ఎస్టేట్, టెక్నాలజీ, డేటా సెంటర్, ఎనర్జీ రంగాల్లో భిన్నమైన పోర్ట్‌ఫోలియోలను పెరోట్ నిర్వహిస్తున్నారు. పబ్లిక్ ప్రైవేటు ప్రాజెక్టుల్లో భాగస్వామిగా ఉన్నారు. రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్, ఏవియేషన్స్ రంగాల్లో పెరోట్ రూపొందించిన వెంచర్లు అమెరికా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపాయి. ఇన్నోవేటివ్ రియల్ ఎస్టేట్, పబ్లిక్-ప్రైవేటు ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలని, ఏపీలో పెట్టుబడులు పెట్టాలని పెరోట్‌ను లోకేశ్ కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాజెక్టులు టెక్సాస్ తరహాలోనే ఏపీలోనూ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయల కల్పన రంగంలో పెట్టుబడులకు అనువైన వాతారణం ఉందని, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులు, పట్టణాల అభివృద్ధిలో సహకారం అందించాలని కోరారు. విశాఖలో ఏవియేషన్ వర్సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని, ఏరోస్పేస్ టెక్నాలజీలో ఏపీ ఆకాంక్షలు నెరవేర్చడం, ఏవియేషన్ హబ్ ఏర్పాటులో సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించాలన్నారు. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ ఉందన్నారు. హైవేలు, పోర్టులు, పట్టణాభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టే అవకాశాలు పరిశీలించాలని పెరోట్‌ను లోకేశ్ కోరారు.

# నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్కరణ సభలు

## జరపండి నవంబర్ 1న కంబాలపల్లి లో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి

### సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28

మహబుబాబాద్ పట్టణ పరిధిలో భూమికోసం భుక్తి కోసం దేశ ముక్తి కోసం నూతన ప్రజాస్వామ్య రాజ్యం పేరా బుడకపు ఎన్కౌంటర్లు గుండాలు మాఫియాల చేత అనారోగ్యాలతో అనేకమంది విప్లవకారులు విప్లవ ఉద్యమంలో అమరులయ్యారు వారి ఆశయ సాధన తుద కంట ముందుకు సాగుతామని నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన సంతాప సభలు స్మారక సభలు జరపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్ పిలుపునిచ్చార మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో కర పత్రలు ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల దారిలో ఎందరో అమరులు తమ రక్తంతో ఎర్ర జెండాను అనేక త్యాగాలతో నిర్మించిన విప్లవ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో అసమాన త్యాగాలు చేశారని ఇవాళ దేశం గురించి మాట్లాడే వాళ్ళందరూ దేశ ద్రోహు లయ్యారని ప్రజా ఉద్యమాలు టెర్రరిజం అయిపోయాయి ఏ ప్రభుత్వంలో నైనా ప్రభుత్వం అనుసరించే రాజకీయ ఆర్థిక విధానాలపై నే ఫలితాలు ఆధారపడి ఉంటాయి .మోడీ ప్రభుత్వం బడా భూస్వామ్య సామ్రాజ్యవాద ద్రవ్య పెట్టుబడి విధేయతతో ఊడిగం చేస్తుందని ఆయన అన్నారు .మోడీ ప్రభుత్వం తన పాలనలో అబద్దా లకు దోపిడీకి అవినీతికి అణిచివేతకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని వాగ్దానాల వరద పారించారు తప్ప ఆచరణలో వాస్తవ రూపం దాల్చలేదని ఆకలి విద్య అనారోగ్యం మౌలిక సదుపాయాలు ఉపాధి కల్పన వంటి ప్రాథమిక సమస్యలు పరిష్కరించ లేకపోయారని దేశాన్ని తిరోగమన బాట పట్టించారని ఆర్థిక నేరగాల పై చర్యలంటూ అక్కున చేర్చుకున్నారని చట్టాలను చుట్టాలుగా మార్చుకున్నారని ప్రశ్నిస్తున్న గొంతులను నులిమేరని మోడీ పరిపాలన కార్పోరేట్లకు ఉపయోగ తప్ప సామాన్యులకు భారంగా కొనసాగుతున్నదని అందుకే ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే వడ భూస్వామ్య బూర్జువా.సామ్రాజ్యవాద మతతత్వ పాలకుల కూటమికి.వ్యతిరేకంగా ప్రజాతంత్ర ఉద్యమాన్ని చేపట్టి విజయవంతం చేసుకోవడమే ప్రజల ముందున్న ఏకైక మార్గం అని అందుకని నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్కరణ సభలు వర్ధంతి సభలు విస్తృతంగా నిర్వహించవలసిందిగా ప్రజలకు పార్టీ శ్రేణులకు పిలుపు నిస్తున్నాం నవంబర్ 1న మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో కామ్రేడ్స్ సురేషన్న సైదులు స్మారక బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్ నాయకులు బట్టు చైతన్య సామ పాపయ్య బోనగిరి మధు తెల బోయిన లక్ష్మయ్య పర్వత కోటేష్ తెలబోయిన కృష్ణ విజయ్ శ్యామ్ సుష్మత్ తదితరులు పాల్గొన్నారు





## పొంగులేటి శ్రీనన్న పుట్టినరోజు వేడుకలలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు

అశ్వరావుపేట జనసముద్రం న్యూస్. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేక్ కట్ చేసి ఒకరినొకరికి తినిపించుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో శీనన్న వర్ధిల్లాలని ఆక్షాక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాంబాబు , చిన్నంశెట్టి సత్యనారాయణ ,సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్ , నంద్రు రమేష్ , కానూరి మోహనరావు , వేముల ప్రతాప్ , కోలా లక్ష్మినారాయణ,ఆళ్ల సత్యనారాయణ , మిండ హరిబాబు, తగరం ముత్తయ్య , శంకర్ , శేఖర్ , మోర్ల వెంకన్న, రామస్వామి , ఆళ్ల నాగేశ్వరరావు , మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించోద్దని ధర్నా

### 100 కోట్లకు ప్రజల ప్రాణాలను అదాని సిమెంట్ ఫ్యాక్టరీకి తాకట్టు పెట్టిన ప్రభుత్వం -అఖిలపక్షం



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట,అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించొద్దని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రామన్నపేట సుభాష్ సెంటర్లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొల్ల మోదీరాందేవ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్,బీజేవైఎం నాయకులు అక్కినపల్లి సైదులు,బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్,మాదం లింగస్వామి,డీఎస్పీ మండల అధ్యక్షుడు అశోక్,నకిరేకంటి నరేందర్ బర్ల దిలీప్,మేడి మల్లేష్ పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ రామన్నపేటలో సిమెంట్ కు సంబంధించిన ఎలాంటి ముడిసరుకు దొరకదు అయినా ఇక్కడ పరిశ్రమ నిర్మించాల్సినటువంటి అవసరం ఏముంది రామన్నపేటతో పాటు చుట్టూ మండలాలు గ్రామాల ప్రజలతో చెలగాటలాడుతుంది.ఈ ప్రభుత్వం,అదాని 100 కోట్లు స్కిల్ డెవలప్మెంట్ కు ఇవ్వగానే సిమెంట్ ఫ్యాక్టరీకి సానుకూలంగా మారింది.ఈ ప్రభుత్వం,మూడు పంటలు పండే ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలని ఒక కుట్రలో భాగమే ఈ సిమెంట్ ఫ్యాక్టరీ,ఈ ప్రజలను అనారోగ్యాన్ని గురి చేయాలనే సిమెంట్ ఫ్యాక్టరీని తీసుకొస్తుంది ఆదాని కంపెనీ,కమిషన్ల కక్కుర్తిబడి ప్రజల అస్తిత్వాన్ని తాకట్టు పెట్టింది ఆదాని కంపెనీకి ప్రభుత్వం,కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా అభిప్రాయంలో 100% మంది అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని వ్యతిరేకించిన ప్రభుత్వానికి బుద్ధి రాలేదు,ప్రజా వ్యవస్థ లేని కాడ పంటలు పండని కాడ ఈ పరిశ్రమలు నిర్మించాలి.అలాంటి పర్యావరణ నిర్బంధను తుంగలోకి తొక్కి బలవంతంగా రామన్నపేట ప్రజల మీద సిమెంట్ పరిశ్రమను పెట్టాలని చూస్తున్నారు.ప్రభుత్వ నాయకులు పరిశ్రమ వల్ల రెండు లక్షల మంది అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి దాపురించింది గనుక వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని రామన్నపేటలో ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దుచేసి ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేయాలన్నారు .లేకుంటే ఎమ్మెల్యే ఎంపీ మంత్రుల ఇల్లు ముట్టడించి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొల్ల మోదీరాందేవ్,ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్,బీజేవైఎం నాయకులు అక్కినపల్లి సైదులు,బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్,మాదం లింగస్వామి,డీఎస్పీ మండల అధ్యక్షుడు అశోక్,నకిరేకంటి నరేందర్,బర్ల దిలీప్,మేడి మల్లేష్, మహేష్, మంజుల,రమాదేవి,ఉదయ్ శ్రీ,విష్ణు పాల్గొన్నారు.



## ప్రజావాణి లో 71 ఫిర్యాదులు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 28:

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో (71) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# జిల్లా కలెక్టర్ గిరిజన రైతుకు వెంటనే ఆర్వో ఎఫ్ఆర్ పాస్ బుక్ ఇప్పించాలి

**అవినీతి, అక్రమాలకు పాల్పడిన జూనియర్ అసిస్టెంట్ సారంగపాణి మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగి బాలాజీ లను సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని డిమాండ్**

**లేనియెడల వందల మందితోని జిల్లా డిడి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరిక**

**హతిరం నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి టౌన్ అధ్యక్షుడు మహబూబాబాద్జి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28

మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో పాస్ పుస్తకాలు అమ్ముకుంటున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ టౌన్ అధ్యక్షుడు హతిరామ్ నాయక్ మాట్లాడుతూ కేసముద్రం మండలం కోమటిపల్లి గ్రామం పాత తండా చెందిన భూక్య చందర్ తండ్రి బధ్య తన వారసత్వంగా వస్తున్న రెండు ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నారు. ఆ భూమి కోసం గతంలో జైలుకు వెళ్లి రావడం జరిగింది. గిరిజన లంబాడి రైతుకు గత సంవత్సరం క్రితం ఆర్ వో ఎఫ్ ఆర్ పాస్ బుక్ వచ్చింది. అట్టి పాస్ బుక్ ను డిడి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఇవ్వకుంటే ఆరైతు జిల్లా ఫారెస్ట్ అధికారి దగ్గర పెళ్లి తమ సమస్యను చెప్పుకుని పిడిఎఫ్ రూపంలో తీసుకోవడం జరిగింది. దానిపైనే బ్యాంకులో రైతుబంధు తీసుకోవడం జరిగింది. ఆ తర్వాత నుండి కొత్తగా వచ్చిన ఆర్ఓ ఎఫ్ ఆర్ పట్టేదారు పాసుపుస్తకం కోసం డిడి కార్యాలయం చుట్టూ తిరుగుతుంటే జిల్లా కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు పాస్ బుక్కులు ఇప్పిస్తామని చెప్పి జిల్లా టిడిపి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు సారంగపాణి మరియు బాలాజీలు పదివేల రూపాయలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకుంటే అతని భార్యను మానసికంగా, శారీరకంగా వేధించ దానికి ప్రయత్నం చేశారు. ఉద్యోగుల మాటలు వినకపోతే చివరకు పాస్ బుక్కులు మాయం చేశారు. గత సంవత్సరం నుండి జిల్లా డిడి కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగు తున్న కూడా వారికి న్యాయం జరగడం లేదు. పైగా గిరిజన రైతులపై దౌర్జన్యం చేస్తూ పాత తండాకు సంబంధించిన ఐదుగురు రైతుల యొక్క పాస్బుక్కులు కేసముద్రం ఎంపీడీవో కార్యాలయం లోనే ఉంది అని బెదిరించారు. ఏమైనా ఉంటే అక్కడ వెళ్లి తేల్చుకోండి అని అన్నారు. చేసేదేమీ లేక లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ సహాయంతో జిల్లా డిడి కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులను గట్టిగా నిలదీయగా డిడి కార్యాలయంలో బస్తాల నిండా ఆర్వో ఎఫ్ఆర్ పాస్ బుక్కులు దొరికాయి అందులో గిరిజన రైతుకు సంబంధించిన బుక్కులు ఉన్నాయి. ఇకనైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గిరిజన రైతుకు వెంటనే ఆర్ఓఎఫ్ ఆర్ పట్టా పాస్ బుక్కులు ఇప్పించి గిరిజన రైతులకు ఇబ్బందులకు గురిచేసి, అవినీతి అక్రమాలకు పాల్పడి, పట్టా బుక్కులు దొంగతనాలకు పాల్పడ్డ జూనియర్ అసిస్టెంట్ పాణి మరియు బాలాజీ లను వెంటనే సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల వందల మందితోని డిడి కార్యాలయాన్ని ముట్టడికి చేస్తామని హెచ్చ రించారు.



## అర్రెం రాములు గారి పార్థివదేహానికి పూలమాల నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28 గూడూరు మండల కేంద్రంలోని బోల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అర్రెం రాములు మరణించడంతో వారి యొక్క పార్థివ దేహానికి పూలమాలవేసే ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ,గూడూరు మండల అధ్యక్షులు అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మండల యూత్ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అలాగే గ్రామ మాజీ సర్పంచ్ వార్డు మెంబర్లు ఎంపీటీసీ గ్రామ నాయకులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుటుంబ సభ్యులు కార్యకర్తులు తదితరులు పాల్గొన్నారు...



## కురువిలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28

మహబూబాబాద్ జిల్లా కొరివి మండలం లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కొరివిలో ఘనంగా నిర్వహించారు. వారి జన్మదినమును పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకు కట్ చేసి ప్రజలకు పంచారు. మరిపెడ క్రాస్ రోడ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొరివి పట్టణ అధ్యక్షులు ఎన్ రాజేందర్ కుమార్, తులసియా తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగయ్య, కొరివి గ్రామ కాంగ్రెస్ నాయకులు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, మాజీ సర్పంచ్ తుకారం నాయక్, కానుగంటి వీరన్న, కామెంట్ల ఆనందం, డాక్టర్ దాడిగల శరత్, బోడ శ్రీను, ఎరువుల వ్యాపారి రాము, బాలాజీ, బాధ వీరభద్రం మరియు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తులసియా తండా కాంగ్రెస్ నాయకులు మూడు లింగయ్య కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా లింగయ్య నాయక్ మాట్లాడుతూ మంత్రివర్యులు శ్రీనివాస రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.




## సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరార్

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి సబ్ జైలు నుంచి ఓ రిమాండ్ ఖైదీ పరారయ్యాడు.అయితే ఈ ఘటన కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళ్లితే ఈనెల 22న రిమాండ్లో ఉన్న ఖైదీని జైలు సిబ్బంది వైద్య పరీక్షల నిమిత్తం సమీప ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు.ఈ తరుణంలోనే పోలీసుల కళ్ళు కప్పి ఆ ఖైదీ అక్కడ నుంచి సైలెంట్ గా పరారయ్యాడు. అనంతరం పోలీసులు రిమాండ్ ఖైదీని తిరిగి పట్టుకొని గుట్టుచప్పుడు కాకుండా సబ్ జైలుకు తరలించారు.



## ఘనంగా రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ దమ్మపేట మండలం గండుగులపల్లి. ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ మన ప్రియతమ నేత రెవెన్యూ,గృహ నిర్మాణ' సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో శీనన్న వర్ధిల్లాలని అక్షాంకిచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయురాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28 డీఎస్సీ 2024 ద్వారా ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లిలో. ఉపాధ్యాయురాలిగా నియామకమైన గిద్దె శృతి మేడం, వారి కుమారుడు సాహస్ అభినందన్ ను ఆమె పనిచేస్తున్న ఇదే పాఠశాలలో చేర్పించి నలుగురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు మాట్లాడుతూ కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినందుకు శృతి మేడమ్ ను అభినందించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా సమాజంలో ఆయా పాఠశాలల పట్ల నమ్మకాన్ని పెంచినవారు అవుతారని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల చదువుకు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి మోయలేని ఫీజుల భారంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసుకోకుండా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించి, ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి మౌనిక, మాడిశెట్టి సూర్య ప్రకాష్, జి పవన్ రాజ్, బి కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, బానోత్ శంకర్ పాల్గొన్నారు.

## తక్షణమే డీఏల నిర్ణయం పై పునః పరిశీలించి 3 డీఏ లు ప్రకటించాలి.

### - టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం.ఆ.ఖాద్రీ విజ్ఞప్తి.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 28 అక్టోబర్ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలకు బకాయిలున్న ఐదు డీఏలకు ప్రభుత్వం ఒక డీఏ ప్రకటించడం సరికాదని తక్షణమే పునః పరిశీలించి 3 డీఏ లైనా ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు %వీ.ూా%.ఖాద్రీ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ 5 డీఏ లు పెండింగ్ లో ఉండగా కేబినెట్ ఒక డీఏ ప్రకటించడం పట్ల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారన్నారని క్షేత్రస్థాయిలో సభ్యులు సంఘాలకు నిలదీస్తున్నారనన్నారు. అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయిలు పడిన మూడు డీఏలను, పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తామన్నారు.,సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరిస్తామని, జీఓ 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొని ఇపుడు దాటి వేస్తున్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలందరి 1.87 తో ఈ ప్రభుత్వం ఏర్పాటైన విషయం మరువద్దని గత ప్రభుత్వాల వైఖరి అవలంబించిద్దని విజ్ఞప్తి చేశారు. వినిమయ ధరల సూచీకి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతున్నా నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ జాడ్యం ఎందుకని ప్రశ్నించారు ఎం.ఏ.ఖాద్రీ,తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు.

## కంగ్టి మండల ప్రజలకు విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేసిన కంగ్టి ఎస్సై విజయ్ కుమార్



కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27 సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి లో ఆదివారం ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు క్షేమంగా ఉండాలని కోరారు. విద్యార్థులు చదువుకునే వయసులో విద్యాబుద్ధులు క్రమశిక్షణ ఇంట్లో తల్లిదండ్రులు తర్వాత పాఠశాలలో ఉపాధ్యాయులు నేర్పించాలి అలా కాకుండా యువకులు స్మార్ట్ ఫోన్ మాయలో పడి వివిధ రకాల నేరాలకు వ్యసనాలకు బానిసై పోతున్నారు కాబట్టి తమ పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని తల్లిదండ్రులకు సూచించారు అదేవిధంగా యువకులు రోడ్లపై హెల్మెట్ లేకుండా బండి పేపర్ లేకుండా లైసెన్స్ లేకుండా త్రిబుల్ రైడింగ్ లో పట్టుబడిన నేరుగా వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు చదువుకునే విద్యార్థులు ఒకసారి కేసు నమోదు అయితే జీవితంలో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలకైన అర్హతను కోల్పోతారు అని తెలిపారు దీపావళి పండుగ పేరుతో ఎక్కడైనా పేకాట ఆడినట్లు సమాచారం ఉంటే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదు కేసు నమోదు చేసి చట్టపరమైన శిక్ష తప్పదని హెచ్చరించారు అలాగే తాగి ఎవరైనా పబ్లిక్ లో న్యూషన్స్ చేస్తే కొత్త చట్టం ప్రకారం శిక్ష జరిమానా విదించడం జరుగుతుందని తెలిపారు.



## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలి.

### ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం - పి డి ఎస్ యు ఆధ్వర్యంలో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్లో పిడిఎస్సీ మహబూబాద్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీచర్మెంటు స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పై చదువుకి వెళ్ళటానికి సర్టిఫికెట్లు అడుగుతే మేనేజ్మెంట్ ఇవ్వకపోవడంతో పైసలు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పెండింగ్ లో ఉన్న రియం బర్స్మెంట్ ని విడుదల చేయకపోతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు అలాగే ఉన్న గురుకులాలకు విద్యాసంస్థలలో ఉన్న సమస్యలు పరిష్కరించకపోగా కొత్తగా స్కిల్ యూనివర్సిటీలని కొత్త గురుకులాలని ప్రభుత్వం కొత్త నాటకానికి తరలిపిందని తక్షణమే ఈ నాటకానికి ముగింపు పలికి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచించాలని వారికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భువనగిరి మధు జిల్లా అధ్యక్షుడు నాగరాజు జిల్లా నాయకులు విజయ్ సుష్మన్ టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదారాబాద్ లో త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్ధార్ వల్లభాయ్ పటేల్ 149 వ జయంతి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28

సందర్భంగా జాతీయ పురస్కారం ఎం ఎస్ పి జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ కి అవార్డును అందించడం జరిగింది, అనంతరం గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ మాట్లాడుతూ గడిచిన 30 సంవత్సరాల నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు సేవా దృక్పథంతో కొన్ని సేవ కార్యక్రమాలను చేసినందున నాకు హెూప్ సేవా సంస్థ వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ అవార్డును అందించినందుకు దైద వెంకన్న వారి సతీమణి గార్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ నేను కరోనా సమయంలో మున్సిపాలిటీ కార్మికులకు, పోలీసులకు, కరోనా వచ్చిన పేషెంట్లకు దగ్గర ఉండి వైద్య సేవలను అందించడమే కాకుండా, మున్సిపాలిటీ కార్మికులకు కోడిగుడ్లు, అరటి పండ్లు, పాలు అందజేయడం జరిగింది, మున్సిపాలిటీ కార్మికులు, పోలీసు వారు కరోనా పీరియడ్లో చావును ఎదిరించి సేవ చేసినందుకు వారికి పాలతో పాలాభిషేకం చేయడం జరిగింది, అదేవిధంగా మొన్నటికి మొన్న వరద బాధితులకు రైల్వే స్టేషన్లో సుమారుగా 200 మంది ప్రయాణికులకు మంచి భోజనాన్ని అందించడం జరిగింది. అదే కాకుండా అనాధ పిల్లలకు అనాధ ఆశ్రమాలకు వెళ్ళి స్వాతంత్ర దినోత్సవ రోజు జనవరి 26 తారీకు రోజున వారికి మంచి భోజనం అందించి పండ్లు, పాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అనేకమంది నిరుపేదలు ఇంటి స్థలం లేని వారి కోసం సుమారుగా 500 కుటుంబాలకు మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ భూమిని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ జెండా తో పేదలకు ఇంటి స్థలాలు పంచడం జరిగింది. ఇప్పుడు ఆ పేదలు ఇంటి నెంబరు, పట్టాలు వచ్చి సంతోషంగా రోజువారి కూలి చేసుకొని జీవనం గడుపుతున్నారు, అలాగే ప్రతి సంవత్సరం వర్షా కాలంలో చెట్లను దైద వెంకన్న ప్రజా హృదయం నేత సహకారంతోటి కాలనీలో పండ్ల చెట్లను కూడా నాటడం జరిగింది,అదేవిధంగా వృద్ధులు, వితంతులు, వికలాంగుల కోసం గౌ, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి వారికి పెన్షన్ వచ్చే విధంగా ఎన్నో ఉద్యమ పోరాటాలు చేయడం జరిగింది, ఇంకా ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సామాజిక ఉద్యమాలు ఎక్కడ అన్యాయం జరుగుతే అక్కడ పేదల పక్షం నిలబడ్డ చరిత్ర ఉంది,నా శ్రమను గుర్తించి హెూప్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు మిత్రుడు దైద వెంకన్న వారి సతీమణి నాకు సర్దార్ వల్లభాయ్ పటేల్ అవార్డును అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను,

## విశాల భారతదేశం అంతటా ఎస్ఎఫ్ఐదే విజయ బావుటా

### హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ ప్యానల్ విజయకేతనం

### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్




దామరచర్ల మండలం. అక్టోబర్ 28.(జనసముద్రం న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలోని అద్దంకి జాతీయ రహదారిపై బాణాసంచాలు కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు,అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి సంఘ ఎలక్షన్ లో ఎస్ఎఫ్ఐ కూటమి చారిత్రాత్మక విజయాన్ని కైవసం చేసుకోవడం జరిగిందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఏబీవీపీకి,ఎన్ఎస్ యుఐ కి స్థానం లేదని మరోసారి నిరుపించిన హెచ్ సియు యూనివర్సిటి విద్యార్థి లోకాని కి మండల కమిటీ పక్షాన జేజేలు తెలియచేస్తున్నామని దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలో ఏ యూనివర్సిటీలో ఎలక్షన్లు జరిగిన విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ ప్యానల్ విజయదుంబిక మోగించడం సంతోషకరమన్నారు,ఒకపక్క దేశంలో బీజేపీ పార్టీకి చెందిన ఏబీవీపీ సంఘం మరియు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అనుబంధ సంఘమైన ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘాలు ఎన్ని కుట్రలకు తంత్రాలు చేసిన డబ్బు మద్యం ఎన్ని ప్రలోభాలు చూపిన విశ్వవిద్యాలయాలు అధికార దుర్వినియోగని పాల్పడే సంఘాలకు స్థానం లేదని నిత్యం విద్యార్థుల కోసం పోరాడే సంఘం ఎస్ఎఫ్ఐ అని నిరూపించారన్నారు,విద్యారంగ సమస్యల కోసం పోరాటం చేస్తూ తమ జీవితాలను త్యాగం చేసి లాఠీలు తూటాలను జైలు గోడలను సైతం తట్టుకొని మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానీయమని బాధ్యయుతమైన దేశభక్తి గల విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఎప్పుడు అగ్రభాగాన ఉంటుందని అన్నారు,విద్యార్థి సంఘ నాయకులు ఎంతో మంది విద్యార్థులు అమరవీరుల త్యాగాలతో తడిసిన తెల్లటి గుడ్డ పై ఎర్రటి చుక్క ఎప్పటికీ విద్యార్థుల వెన్నంటు ఉండి పోరాటాలను ఉధృతం చేస్తుందని అన్నారు,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అందించిన స్ఫూర్తితో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులందరికి కూడ గట్టి బలమైన విద్యార్థి పోరాటాలు నిర్వహి స్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో దత్తు, నరసింహా, గణేష్, వంశీ, అశోక్, కార్తీక్, సింహాద్రి ,అజయ్,రాహుల్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి,మార్కెట్లకు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చెపట్టాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్




యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్. 28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఐకెపి,మార్కెట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం రోజున సిపిఎం బీబీనగర్ మండల కమిటీ సమావేశం ఎరుకలి బిక్షపతి అధ్యక్షతన సిపిఎం మండల కార్యాలయం బీబీనగర్ జరుగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఇప్పటికే రైతులు 70 శాతంపైగా వరి చెల్లు కోసి ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారని అన్నారు. మార్కెట్లలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం,వరి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి పట్టాలు లేకా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత పంట సందర్భంలో ధాన్యం కొనుగోలు వెను వెంటనే చెయ్యకపోవడంతో వర్షాలు పడి ధాన్యం తడిసి మోలకెత్తడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి తక్కువ ధరకు అమ్ముకున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నర్సింహ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల వాగ్దానాలలో వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి నేడు మాట మార్చి సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం సరైనది కాదని దీన్ని పూర్తిగా విరమించుకోవాలని రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేస్తున్న సందర్భంలో ఎక్కడ కూడా రైతులకు నష్టం జరగకుండ చూడాలని,కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు వివిధ రకాల కారణాలు చూపి కోత విధించకుండ చూడాలని,ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇస్తూ క్వింటాలు ధాన్యాన్నికి ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నర్సింహ కోరారు. సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చేనెల 3వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలోని షాదీఖానాలో నిర్వహిస్తున్న సిపిఎం 8వ మండల మహాసభలో పార్టీ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పాల్గొంటున్నారని తెలియజేసినారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాటి దెవెందర్ రెడ్డి,చింతల సుబ్బారెడ్డి,బాలబొయిన జంగయ్య,పి. యాదమ్మ,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన జన్నారం స్లేట్ పాఠశాల విద్యార్థులు

ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 28,

(జన సముద్రం న్యూస్) జన్నారం:- పాఠశాల క్రీడల ఫెడరేషన్ అండర్ 14, అండర్ 17 విభాగంలో ఉమ్మడి ఆదిలాబాద్ జోనల్ స్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, జన్నారం స్లేట్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని, సోమవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం జరిగిన బాస్కెట్బాల్ టోర్నమెంట్ మంచిర్యాల జిల్లాలోని బాయ్స్ హైస్కూల్ నందు నిర్వహించిన జోనల్ స్థాయి బాస్కెట్ బాల్ టోర్నీలో స్లేట్ పాఠశాలకు చెందిన 7 గురు విద్యార్థులు అర్హత సాధించాలన్నారు. అండర్ 17 బాలుర విభాగంలో జి సాయి చరణ్, వి రోహన్ రావు, అండర్ 17బాలికల విభాగంలో అయేశ, అలాగే అండర్14 బాలుర విభాగంలో యు.అభినవ్, టి శ్రీశాంత్, అండర్ 14 బాలికల విభాగంలో అక్షిత, చైత్ర లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరుపున రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవడం జరిగిందని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరుపున రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను స్లేట్ హై స్కూల్ డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి ప్రిన్సిపాల్ శిరిన్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు సంతోష్, యం నగేష్, జ్యోష్న ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.



## నవంబర్ 1 న బీసీ కమిషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో పర్యటన.

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతీ.

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 28) హుజురాబాద్.

వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి,సామాజిక,రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నేతృత్వంలో నవంబర్ 1వ తేదీన కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియం లో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్(కరీంనగర్,పెద్దపల్లి,జగిత్యాల,రాజన్న సిరిసిల్ల) జిల్లా ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్, బృందం సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు నవంబర్ 1వ తేదీన కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం కార్యాలయానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. బిసి కమిషన్ సభ్యులు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారు అనగా ఎస్.సి / ఎస్.టి / బి.సి / మైనారిటీ / సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక విశ్లేషణ పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు,ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బి.సి కమీషన్ బృందం వారికి అందజేయవచ్చును. అభ్యర్థనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి (6) సెట్లను కరీంనగర్ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్,సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## దడిగల శంకరయ్య విద్యా సేవలు ఆదర్శనీయం.

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 28) హుజురాబాద్. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల విద్యాధికారి శ్రీ దడిగల శంకరయ్య గారి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం బొమ్మపూర్ గ్రామంలో ఘనంగా జరిగింది.జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నేతలు భారీ సంఖ్యలో హాజరైనారు.ఈ సందర్భంగా పి.ఆర్.టి.యు తెలంగాణ జిల్లా శాఖ కూడా శంకరయ్య ని ఘనంగా సన్మానించింది.జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్,పసుల శంకర్ నేత అతను చేసిన సేవలను కొనియాడుతూ తాను అంచలంచెలుగా మండల విద్యాధికారిగా ఎదిగిన తీరును గుర్తుచేసుకొని శంకరయ్య ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ కూడా విద్యనే ఆయుధంగా మలచుకొని మహోన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేయాలని తెలిపినారు. బొమ్మపూర్ గ్రామంలో సామాన్య అణగారిన వర్గాలకు చెందిన దడిగల శంకరయ్య గారు కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి తన పిల్లలను కూడా ప్రభుత్వ కొలవుల్లో చేరే విధంగా ఉన్నత చదువులు చదివించడమే కాకుండా చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఆదర్శనీయుడుగా పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. అతని యొక్క భావి జీవితం ఆయురారోగ్యంగా ఆదర్శనీయంగా ఉండాలని తెలిపారు.శంకరయ్య ను సన్మా నించిన వారిలో ఏ సి జి మండల రవీందర్ రెడ్డి,భూపాలపల్లి చిట్యాల మండల విద్యాధికారులు దేవా నాయక్,రఘుపతి,ప్రకాష్ బాబు,మహాదేవపూర్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యా యులు బందం రాజి రెడ్డి, పి.ఆర్.టి యు తెలంగాణ బాధ్యులు ఎల్కటి శరత్, శ్యామ్,కురుసం అనిల్,బోట్ల సాంబయ్య,బిసిటియు జిల్లా అధ్యక్షులు రాచకొండ భాస్కర్,రాంబాబు,దేవేందర్, జనసేన రాష్ట్ర నాయకులు కాలువ రాజశేఖర్ పాల్గొన్నారు.




## రైల్వే స్టేషన్ స్టాల్స్ లో ఏ వస్తువునైనా ఎమ్మార్పీ రేట్లకు విక్రయించరు - దోపిడీకి గురవుతున్న ప్రయాణికులు

జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,అక్టోబర్28,

విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో వున్న ప్రతి ఒక్క ప్లాట్ఫారం 1నుంచి 8వ నంబర్ ప్లాట్ఫారం వరకు వున్న అన్ని రకాల స్థాల్స్ లోని ప్లాట్ఫామ్స్ పై తోపుడు బల్ల పై వ్యాపారం నిర్వహించే వ్యాపారులు స్టాల్స్ లో వ్యాపారం నిర్వహించే వ్యాపారులు వారు విక్రయించే ప్రతివొక్క వస్తువు పై ఎమ్మార్పీ రెట్ కంటే అధికంగా 5రూపాయలనుంచి10 రూపాయల వరకు ప్రయాణికులనుంచి వసూలు చేస్తున్నారు,,,ఎవరైనా ప్రయాణికులు వారిని నిలదీస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు,,ముఖ్యం వ్యాపారస్తులు తినుబండారాల మీద మిల్క్ సంబధిత వస్తువుల మీద ఎక్స్ట్రా రేట్లు వేసుకొని అమ్మకాలు సాగిస్తున్నారని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు,, బయట 15 రూపాయలకు విక్రయించే మిల్క్ బిస్కెట్ పేకెట్ రైల్వే స్టేషన్ లో 20 రూపాయలకు విక్రయిస్తున్నారని అలాగే బయట 5,10,రూపాయలకు విక్రయించే కుర్ కురే పేకెట్ రైల్వే స్టేషన్ లో 10 నుంచి 20 రూపాయలకు విక్రయిస్తున్నారు అని చెబుతున్నారు,,ఇప్పటికైనా సంబధిత రైల్వే అధికారులు,సంబధిత ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రయాణికులుంకోరుతున్నారు,,



## వెంకటేష్ విందు లో పాల్గొన్న డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28

లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి గ్రామం గొల్లపల్లిలో సోమవారం నాడు సోడి వెంకటేష్ యాదవ్ గారు ఇచ్చిన విందులో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా,యువజన, క్రీడ శాఖ మంత్రి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సోడి వెంకటేష్ యాదవ్ ఎన్నికల ముందుచంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని అలాగే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గ ఎమ్మెల్యేగా గెలుపొందాలని శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి పొర్లుదండాలతో వచ్చి అమ్మవారికి బోనం సమర్పిస్తానని మొక్కుకున్నారని మొక్కుబడి నెరవేర్చి ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు సంతోషంగా ఉంది అన్నాడు . ఈ కార్యక్రమంలో మండల నాయకుడు యనమల మదనమోహన్, వెంకటేష్ యాదవ్,కాంట్రాక్టర్ రాజు, డాక్టర్ షఫీ నాయక్, కావలి ఆంజనేయులు ఆదిమూలం కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 3 వరోజు అన్నదానం

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,అక్టోబర్:28 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు దాతల సహకారంతో అయ్యప్పభక్తసమాజం కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించ బడుతుంది.. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఈ నెల 26 వతేది నుండి ప్రారంభించారు..మొదటి రెండు రోజులు అయ్యప్ప భక్త సమాజం వారు అన్నదానం చేయడం జరిగింది. .ఈ రోజు 3వరోజు క్రీస్తుశేషులు వెలగల సత్యనారాయణ రెడ్డి వారి భార్య గంగా రత్నం గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు ఈ రోజు మాలధారణ చేసిన స్వాములు కి ఉదయం వడి,మధ్యాహ్నం భిక్ష, సాయంత్రం వడి ఏర్పాటు చేశారు అని ఆలయ చైర్మన్ గురు స్వామి సబ్బేళ్ల రామారెడ్డి స్వామి తెలియజేసారు.. ఈ అన్నాదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కృపకటాక్షాలు కలుగజేయలని అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించాలి అని కోరారు.

# వార్షిక మహాసభ సమావేశం..!! ఆఫీస్ బేరర్స్ మార్పు

### ఏరియా కోఆర్డినేటర్ మల్లికార్జున రాజు..ఏపిఎం వసుంధర.. 2సం,, ఒక తూరి, మార్పులు చేర్పులు గురించి విన్నవించడం జరిగినది







అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 28 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలంలో కోడూరు మండల సమాఖ్య మహాసభ జరిగినది. ఈ మీటింగ్ కు గ్రామ సంఘం ఓబీలు మండల సమాఖ్య అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి మరియు జనసేన కార్యదర్శి నాగేంద్ర కోడూరు తెలుగుదేశం పార్టీ మండల ఇంచార్జ్ కొమ్మ శివ.. ఏరియా కోఆర్డినేటర్ ఎస్ మల్లికార్జున రాజు, ఏపీఎం పి వసుంధర సీసీలు, వివో ఏ లు మరియు ఎమ్మెస్ ఏ తుపాకుల సుబ్బరాయుడు హాజరు కావడం జరిగింది.. ఈ మీటింగ్ లో నాగేంద్ర మాట్లాడుతూ మన కోడూరు మండలంలో దాదాపు 17,000 మంది పొదుపు సంఘ మహిళలు ఉన్నందుకు నేను ఎంత గర్విస్తున్నాను అలాగే మన కోడూరు వంటలకు ప్రసిద్ధి కావున మన మహిళ లు సీజన్ వారీగా ఊరగాయలు వివిధ రకాల పొడులు పచ్చళ్ళు తయారు చేసుకోవచ్చు ఇటువంటివి ఇటువంటి వాటిని తయారు చేయడానికి మీకు ట్రైనింగ్ ఇచ్చి ఆర్థిక సహాయము కూడా ఏరియా కోఆర్డినేటర్ మల్లికార్జున్ రాజు కల్పిస్తారని అలాగే మీరు చేసిన వస్తువులకు లేబుల్ లేదు లేబుల్ తీసుకుని వాటిని ఓ ఎన్ డి సి ద్వారా అమ్ముకునే అవకాశం ఉంది.. కావున మీరు సుస్థిరమైన జీవనోపాధిలో ఏర్పరచుకొని ఎంతో ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటున్నారు. మీకు చేతనైనటవంటి జీవనోపాధిలో చేసుకోవాలని మేము ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇస్తున్నాము అలాగే మల్లికార్జున్ రాజు మాట్లాడుతు మీరు బ్యాంకు రుణాలతో పాటు ఉమెన్ లెడ్ తీసుకొని మీరు ఏ చేతువృత్తులు చేసుకుంటారో అవి డెవలప్ చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని చెప్పారు, అంతేకాకుండా పొదుపు సంఘం లో ఉన్న సభ్యులకు వివిధ రకాల రుణ సదుపాయాలు కల్పిస్తామని వాటిని మీరు సద్వినియోగం చేసుకోవాలని అలాగే పుస్తకాలు నిర్వహణ సంపూర్తిగా రాసుకోవాలని చెప్పడం జరిగినది అలాగే ఏపీ ఎం వసుంధర మాట్లాడుతూ మీరు ఆఫీస్ బేరర్స్ గా రెండు సంవత్సరము ఉండాలి అలాగే రెండు సంవత్సరంలో పూర్తయిన వారిని మార్చే కొత్త పదాధికారులను ఎన్నుకోవడం జరిగినది వారు మండల సమాఖ్య అధ్యక్షురాలు కే వనిత, కార్యదర్శి ఎస్ షమ్మ కోశాధికారి నీలిమ ,లను మార్చి కొత్తవారిని తీసుకోవడం జరిగినది అధ్యక్షురాలు ఎన్ శ్రీదేవి ,కార్యదర్శి శిరీష ,కోశాధికారు విజయలక్ష్మి ,ఎన్నుకోవడం జరిగినది.. ఇందులకు మండల సమాఖ్య ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగినది.. అని చెప్పుకొచ్చారు.

# న్యాయ విద్యార్థులకు న్యాయం చేయాలి

జన సముద్రం న్యూస్,28 అక్టోబర్,అనంతపురం.

అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో డిప్యూటీ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదుశ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మూడు సంవత్సరాల న్యాయవిద్య ఆరు నెలలు ఆలస్యం తో పూర్తయింది. ఐదవ ఆరో సెమిస్టర్ విద్యార్థులు పరీక్షలు రాయాలంటే మరో సంవత్సరం వేచి ఉండాలి. దీనికి తోడు ఎక్కువమంది ఒక సబ్జెక్టుతో ఫెయిల్ అయ్యారు. ఆరో సెమిస్టర్ ఫలితాలు వచ్చి దాదాపు 20 రోజులు అవుతుంది రివల్యూషన్ ఎగ్జామ్ ఫీజు కూడా విద్యార్థులు చెల్లించారు ఇప్పటివరకు ఆ ఫలితాలు విడుదల చేయలేదు దీంతో ఆరవ సెమిస్టర్ రివల్యూషన్ ఫలితాలు వెంటనే విడుదల చేసి ఒక సబ్జెక్టుతో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం వెంటనే ఐదవ వారవ సెమిస్టర్ సప్లమెంటరీ ఎగ్జామ్ నిర్వహించి న్యాయం చేయాలని డిప్యూటీ జిల్లా కలెక్టర్ ని ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కలిసి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకళపతి అనిత గారితో ఫోన్లో ఈ సమస్య గురించి చర్చించి పిల్లలకు వెంటనే న్యాయం చేయాలని వారికి తెలియజేశారు అనిత గారు కూడా విద్యార్థులను వెంటనే కలవాలని తెలిపారు విద్యార్థులు అనిత గారిని కలిస్తే ఈ సమస్య గురించి ఆల్రెడీ నేను పరిష్కారానికి వెతుకుతున్న ఒక మూడు రోజులు సమయం ఇచ్చారంటే నోటిఫికేషన్ ఇస్తామని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్ రమణ కలిసి వారి



సమస్యను తెలియజేయడం జరిగింది ఉపకులపతి అనిత చెప్పిన వెంటనే మీ సమస్యను తీరుస్తామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు . ఈ సందర్భంగా ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ అసోసియేషన్ సభ్యులు రామకృష్ణ,హేమంత్ రాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ విద్యార్థుల కోసం ఎందాకైనా పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అందరికీ న్యాయం చేయాలని తాపత్రయపడే మాకే అన్యాయం జరుగుతుంది మాకు వెంటనే న్యాయం చేయాలని ఒప్పుకులపతి అనిత గారిని విద్యార్థులు వేడుకున్నారు ఈ సమస్యను నిర్వీర్యం చేస్తే కనుక పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని న్యాయ విద్యార్థులు తెలిపారు.



## కుమ్మరపల్లె గ్రామంలో పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలను పరామర్శించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

రామాపురం-జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 28 రామాపురం మండలం కుమ్మరపల్లె గ్రామంలోని పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలను సోమవారం నాడు వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. సూరకవాండ్లపల్లెలో వైఎస్ఆర్ సిపి నాయకుడు అమరనాథరెడ్డిని, మోకాలికి శస్త్ర చేయించుకుని విశ్రాంతి పొందుతున్న గొర్ల రఘునాథ రెడ్డిని,దూదేకులపల్లెలో పేరాల్సిస్ సోకి వైద్యం పొంది విశ్రాంతి పొందుతున్న సుంకేసుల సిద్ధయ్యను, బసిరెడ్డిగారిపల్లెలో అనారోగ్యం తో బాధపడుతున్న వేంపల్లె హుసేన్ బాష లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి శ్రీకాంత్ రెడ్డి తెలుసుకున్నారు.పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎల్లవేళలా తోడుంటానని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ బసిరెడ్డి,మాజీ డీలర్లు జయరామి రెడ్డి, రాజారెడ్డి, సుంకేసుల పీరయ్య, సహదేవ రెడ్డి,రామచంద్రా రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.



## టీడీపీ సీనియర్ నాయకుడు కి నివాళ్లు అర్పించిన పామిడి వీరా

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28 ( పామిడి రూరల్ )

పామిడి మండల పరధి లో ఉన్నటువంటి పాళ్యం గ్రామం, పామిడి మండలం మాజీ ఎంపీపీ గుర్రం నారాయణ స్వామి, ఆదివారం రోజు గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ,ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా వారి ఇంటి దగ్గరకి వెళ్లి మరణించిన నారాయణ స్వామి భౌతికకయానికి నివళ్ళు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## కమ్మ సామాజిక వర్గాన్ని బ్రహ్మారెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నాడు, దూరం పెడుతున్నాడు అనేది అవాస్తవం.

### ఆంధ్రజ్యోతిలో వచ్చిన ఆర్టికల్ పై స్పందించిన యాగంటి

జనసముద్రం న్యూస్, మాచర్ల, అక్టోబర్ 28.జూలకంటి బ్రహ్మారెడ్డి కమ్మ సామాజిక వర్గాన్ని దూరం పెడుతున్నారని ఆంధ్రజ్యోతి దినపత్రికలో రాయడంపై మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు స్పందిస్తూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పాల్వాయి గేటు గ్రామంలోని బూతులో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎం ధ్వంసం చేస్తుంటే కమ్మ సామాజిక వర్గానికి చెందిన నంబూరు శేషగిరిరావు అడ్డుకోవడం జరిగింది, ఈ సంగతి అందరికీ తెలిసిందే .అయితే ఇటీవల ఆంధ్రజ్యోతి దినపత్రికలో శేషగిరిరావు కుటుంబాన్ని, కమ్మ సామాజిక వర్గాన్ని బ్రహ్మారెడ్డి దూరం పెడుతున్నాడు అనేది అవాస్తవం అని అన్నారు. నంబూరి శేషగిరిరావుని జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగ్గరకు తీసుకుని వెళ్లడం జరిగింది . చంద్రబాబు కూడా నంబూరు శేషగిరిరావు ధైర్య సాహసాలను మెచ్చుకొని శేషగిరిరావు కుటుంబానికి న్యాయం చేస్తానని ఆ రోజు చంద్రబాబు నాయుడు మాట ఇవ్వడం జరిగింది అన్నారు యాగంటి . బ్రహ్మారెడ్డి కమ్మ సామాజిక వర్గాన్ని మరియు శేషగిరిరావుని దూరం పెట్టింది ఎక్కడ లేదన్నారు .ప్రతిరోజు మమ్మల్ని బ్రహ్మారెడ్డి సలహాలు అడుగుతూ ఉంటారన్నారు. అలా అడక్కుండా ఏ పని చేయడన్నారు .కుటుంబం జూలకంటి కుటుంబం అన్నారు కమ్మ సామాజిక వర్గంతో ఆ కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయని అలాంటి ఆయనపై ఆంధ్రజ్యోతి రాసినది అవాస్తవమని, నిరాధారణమైనవి అన్నారు. జూలకంటి దుర్గాంబ తల్లి లాంటిది అన్నారు. ఇలాంటి జూలకంటి కుటుంబం పై అవాస్తవాలు రాయటాన్ని పూర్తిగా ఖండిస్తున్నానని యాగంటి మల్లికార్జున రావు అన్నారు.

# రొల్లలో ప్రజా దర్బార్ కు భారీగా వినతులు

## -సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం

మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్,
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 27
రొళ్ళ మండలం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు, ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికేనని శమడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు తెలుగుదేశంపార్టీఇన్చార్జిగుండుమలతిప్పేస్వామి అన్నారు.

మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలాలకు సంబంధించిన వివిధ సమస్యలపై ఎమ్మెల్యే గారు వినతిపత్రాలను గురువారం స్వీకరించారు
గత ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు వస్తున్నాయన్నారు పింఛను మంజూరు చేయాలని, కొత్త ఇల్లు మంజూరు, ఇళ్ల బిల్లులు అందించాలని, తాగునీరు, సాగునీరు, వన్



బి, అడంగల్, ఈ పాసు పుస్తకం, తదితర సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా అందించినట్లు తెలిపారు ,
ప్రజలు అందించిన సమస్యలను పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు గుండమలతిప్పేస్వామి హామీ ఇచ్చారు ,ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు ప్రజలు నాయకులు పాల్గొన్నారు

# ఆగలి మోడల్ స్కూల్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన



అగలి ప్రతినిధి జనసముద్రం న్యూస్ ,అక్టోబర్ 28 స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు 9 , 10 మరియు 11, 12, వ తరగతి లో ఒకేషనల్ కోర్స్ నందు ఐటి,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎనెబుల్ సర్వీస్ చదువు తున్న విద్యార్థులు ఇండస్ట్రీయల్ విజిట్ లో భాగంగా స్థానిక అగలి మండలంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మరియు కర్ణాటక బ్యాంకులను సందర్శించడం జరిగింది.
స్కూల్ లో కాంప్యూటర్ ను థియరీ గా నేర్చుకున్న విద్యార్థులు ప్రాక్టికల్ వర్క్ ను నెరుగా గమనించడం మరియు ప్రాక్టికల్ గా వర్క్ గురించి బ్యాంకు ఉద్యోగుల తోఅడిగి తెలుసు కోవడం జరిగింది.
ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులకు ట్రైనింగ్ఎక్స్ పీరియన్స్, నాలెడ్జ పెంపొందించుకుంటారు. ఇలాంటి కంప్యూటర్ కోర్స్ మన అగలి మోడల్ స్కూల్ నందు ఉండటం విద్యార్థులకు వారి భవిష్యత్తు కు పునాది గా ఉంటుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,జాఫర్,ఒకేషనల్ టీచర్ జి కె చంద్రబాబు నాయుడు , విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు,

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28 ( పామిడి )
పామిడి పట్టణం నందు ఉన్న శ్రీ హనుమాన్ థియేటర్ యజమాని యల్. వి నాగేష్ కుమారుడు వినయ్ కుమార్, వివాహం స్థానిక కోగటం ఫంక్షన్ హాల్ నందు సోమవారం నాడు జరిగింది. ఈ వివాహానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ విచ్చేసి నూతన వధూవరులనుఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమం లో టిడిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.హెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, మాజీ కౌన్సిలర్, యూనిట్ ఇంచార్జి వై.యు.రామాంజనేయులు,గుత్తి పట్టణ మాజీ కన్వీనర్ రవి శంకర్ గౌడ్,పీకేసీ నాగరాజు,3వ వార్డు సూరి,మాజీ కౌన్సిలర్ రంగనాయకులు,9వార్డు బూత్



ఇంచార్జి శివ, శివ రెడ్డి,మస్తాన్,యుగంధర్, తదితరులు హాజరయ్యారు.

# మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులపై నిరాధార ఆరోపణలు ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురించిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మాచర్ల పట్టణ జనసేన నాయకులు గొబ్బూరి లక్ష్మణ్



జనసముద్రం న్యూస్ మాచర్ల అక్టోబర్ 28.
ఉమ్మడి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మాచర్ల నియోజకవర్గం మొత్తం కూడా ప్రశాంతమైన వాతావరణంలో ఉంది అని ఆయన అన్నారు, గత ప్రభుత్వంలో నడిచినటువంటి గ్రానైట్ లారీలు ఈరోజు ఎక్కడా కూడా లేకుండా అవినీతిపరుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నటువంటి ఏకైక వ్యక్తి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అని ఆయన అన్నారు, ఇటువంటి వ్యాఖ్యలు ఆయన పై రాయడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు, ఈరోజు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు వారి పనిని వారు చేసుకుంటూ స్వేచ్ఛగా జీవిస్తూ ఉన్నారు, నియోజకవర్గం లో ఉన్నటువంటి వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియజేయాలని ఈ సందర్భంగా వారికి మీడియా ముఖంగా తెలియజేస్తున్నామని అని ఆయన అన్నారు..

# పిర్యాదు దారులపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్న బోగస్ సర్టిఫికేట్లదారులు

**- పిర్యాదుదారులకు, బాధితులకు ప్రభుత్వం ప్రాణ రక్షణ కల్పించాలి**

**- ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రతినిదుల బృందం విజ్ఞప్తి**

యండపల్లి రాయచోటి-
జనసముద్రం న్యూస్ అక్టోబరు,18
అన్నమయ్య జిల్లారాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో బోగస్ సర్టిఫికేట్లు నిషేధించి ఏరివేయాలని పిర్యాదు చేసిన బాధితులపై బోగస్ సర్టిఫికేట్లదారులు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, పిర్యాదుదారులకు, బాధితులకు ప్రభుత్వం ప్రాణ రక్షణ కల్పించాలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, రాష్ట్ర ప్రతినిధులు వి.యన్.మునిరెడ్డి,యం.చాంద్ బాష, కందుకూరి రామయ్య , యస్.నజీర్ బాష, పోలు రామలింగారెడ్డి తదితరులు ప్రభుత్వానికి ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో 2002 డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా బోగస్ సర్టిఫికేట్లుతో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) ఉద్యోగాలు పోందినారని,వారి సర్టిఫికేట్లు పరిశీలించి ఏరివేయాలని, ప్రభుత్వ సంస్థలందు శిక్షణ పొందిన వారికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త సంస్థకు బాధితులు ముత్యాల బాలుడు,బిజివేముల అంకిరెడ్డి తదితరులు పిర్యాదు చేసినారు.ఈ నేపథ్యంలో లోకాయుక్త సంస్థ బోగస్ సర్టిఫికేట్లు గురించి ఇన్వెస్టిగేషన్ చేయాలని ఆదేశించడంతో డైరెక్టర్ (ఇన్వెస్టిగేషన్) వారు విచారణ నిమిత్తం రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు (మెల్) గా పనిచేస్తున్న రెగ్యులర్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన విద్య,శిక్షణ అర్హత ధృవీకరణ పత్రాల యొక్క కలర్ జిరాక్స్ కాపీలను పరిశీలన, విచారణల నిమిత్తం లోకాయుక్త సంస్థ కార్యాలయానికి నవబంరు 5 తేదీ నాటికి పంపాలని సర్క్యులర్ జారీ చేశారు. ఈ తరుణంలో బోగస్ సర్టిఫికేట్లు దారులు పిర్యాదు దారులకు, బాధితులకు ఫోన్లు చేసి బెదిరింపు చర్యలకు దిగినట్లు వారు తెలిపారు. సమాజంలో అవినీతి, అక్రమాలను అరికట్టెటందుకు ప్రభుత్వం తగు సత్వర చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.బాధితులకు న్యాయం జరిగే వరకు ధర్మపోరాటాన్ని కోనసాగిస్తామని వారు తెలిపారు.

# సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతున్న పలు గ్రామల రైతులు

## గ్రామాలలో సమస్యలు పరిష్కరించే నాథుడే లేడంటూ రైతుల ఆవేదన

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28. కారంపూడి. కారంపూడి మండలంలోని గాదెవారిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని పలువురు సిబ్బందిని ఇటీవల ఓ ప్రముఖ దినపత్రికలో "నూతన మద్యం ఆఫీసులో నే వేద్దాం" కథనంతో లైన్ ఇన్స్పెక్టర్ ఓర్సు . నాగరాజు, అసిస్టెంట్ లైన్ మాన్ ఎస్. చెన్నకేశవులు, జూనియర్ లైన్ మాన్ , మండాపాక పరబ్రహ్మా చారి, సహచర సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ జి. శ్రీనివాసులు అనే ఉద్యోగులను విధులు నుండి ఇటీవల సస్పెండ్ చేయడం జరిగింది .
ఈ సందర్భంగా సోమవారం పెద్ద కొదంగండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామ రైతులు మాట్లాడుతూ కారంపూడి మండల పరిధిలోని సబ్ స్టేషన్ లలో సిబ్బంది కొరతతో వినియోగదారులుపలుసమస్యలుఎదుర్కొంటున్నారు. వారు ఆరోజు పని ఒత్తిడితో అజీర్ణం వలన ఈనో ప్యాకెట్స్,కిన్లీ సోడా సేవించడం జరిగినదే తప్పా వారు ఎటువంటి మద్యం సేవించలేదని , ఎటువంటి ఆనవాళ్లు ఎక్కడా కనిపించలేదు అని దానిని కొందరు పని కట్టుకొని గిట్టని వారు ఉద్దేశ పూర్వకంగా వీడియో తీసి మద్యం సేవించినట్లు చిత్రీకరించి వారికి అనువైన సోషల్ మీడియాలో పెట్టి , గురజాల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తి కేవలం



ఫిర్యాదు తీసుకొని ప్రముఖ దినపత్రిక కథనం ఆధారంగా వారిని విధుల నుండి సస్పెండ్ చేయడం చాలా బాధాకరమైన విషయం. ఈ ఉద్యోగులు ఆయా గ్రామాల్లో విధులు నిర్వహించేటప్పుడు ఎటువంటి మద్యం సేవించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేసిన దాఖలు లేవు ... వారు విధులలో ఎటువంటి అలసత్వం వహించడం మేము ఎన్నడు చూడలేదు అని విలేకరుల సమావేశంలో రైతులు తెలియపరిచారు.
సరైనవిచారణ చేయకుండా ఏక కాలంలో నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. మరియు సస్పెండ్ అయిన ఉద్యోగుల కుటుంబాలు మనోవేదనకు గురయ్యారు . విధులకు దూరంగా ఉంచడం వల్ల మండలంలోని గాదెవారిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని చిన్న గార్లపాడు, వేపకంపల్లె, చిన్న కొదమగుండ్ల, పెద్దకొదమగుండ్ల , కాకాని వారి పాలెం, రెడ్డిపాలెం, బ్రహ్మనాయుడు కాలనీ గ్రామాల పరిధిలోని వేలాదిమంది వినియోగదారులు గత ఐదు రోజుల నుండి పలు విద్యుత్తు సమస్యలు పరిష్కరించే నాథుడేలేక..ఎక్కడసమస్యలుఅక్కడేమిగిలిపోయాయి . ఇంత వరకు ఏ ఒక్క ఏఈ విధుల్లో చేరక సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితిగా మిగిలిపోయింది. సిబ్బంది కొరతతో ఎక్కడ సమస్యలు అక్కడే మిగిలిపోయాయి. విద్యుత్ ఉద్యోగులపై ఆరోపణలో ఉన్నత అధికారులు ఒక వ్యక్తి ఉద్దేశపూర్వకంగా ఇచ్చిన సమాచారం మేరకు విధులనుండి సస్పెండ్ చేయటం తగదన్నారు.. ఉద్యోగులను విధుల్లోకి చేర్చుకొని ప్రస్తుతం ఉన్న సమస్యలను జటిలం కాకుండా వినియోగదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు. సస్పెండ్ చేసిన ఉద్యోగులనువిధుల్లోకి తీసుకొని వినియోగదారుల సమస్యలనుపరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# డిండి మండలంలో ప్రారంభోత్సవాలు,చెక్కుల పంపిణీ చేసిన:-ఎమ్మెల్యే బాలు నాయక్







జనసముద్రం అక్టోబర్ 28: డిండి :
తెలంగాణప్రభుత్వంరాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వడ్ల కోనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలలో భాగంగా నల్లగొండ జిల్లా డిండి మండలంలోని డిండి,చెరుకుపల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను డిసిసిబి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి సోమవారం దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులునేనావత్బాలునాయక్ప్రారంభించారు.
అనంతరం మండలంలో మంజూరైన 36 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను అందజేయడం జరిగింది.డిండి గ్రామంలోని దేవరకొండ రోడ్ లో నూతనంగా నిర్మించిన గోదాం ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజును చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు.
రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,కఠిన చర్యలు తప్పవని బాలు నాయక్ హెచ్చరించారు.రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచారని తెలిపారు.
ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి సరైన మద్దతు ధర ఉంటుందని అన్నారు.నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.
రైతు పండించిన ఏ గ్రేడు ధాన్యానికి 2320,బి గ్రేడు ధాన్యానికి 2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. తేమశాతం 17 వరకు ఉండాలని,కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి,తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,తూం నాగార్జున రెడ్డి,జాల నర్సింహా రెడ్డి,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్,సిపిఐ నాయకులు బుచ్చి రెడ్డి,బొల్లె శైలేష్,మాజి ఎంపీపీ వెంకట్ రమణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతినేని గోవర్దన్ రావు,రేఖ్య నాయక్,డీసీఈఓ శంకర్ రావు, జిల్లా సహకార కేంద్ర అధికారి పాత్యా నాయక్, ఎంపీడీవోవెంకన్న,తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, డీటీసీస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్,బాల్ రెడ్డి, బాధమోని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి,ఎంఏ కలీం, పొలంలక్ష్మణ్,మేకల కాశన్న,నూకం వెంకటేష్,అవుట మల్లేష్,సాయి,బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రజాభిమాన నేత రెవెన్యూ మంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు.



జనసముద్రం అక్టోబర్ 28
బ్యూరో చీఫ్ టిజి, ఏపీ:
ఉమ్మడిఖమ్మంజిల్లాఅత్యంతప్రజాభిమాననేత బడుగు బలహీన వర్గాల ఆప్త బంధువు, రెవెన్యూ శాఖా మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శి రామాచార్యులుజన్మదినశుభాకాంక్షలుతెలియజేశారు శ్రీ మహాగణాధిపతి శ్రీ సీతారామచంద్రస్వామి వారి శుభాశీస్సులతో శ్రీనివాస్ రెడ్డి గారు ప్రజా సేవలోపాల్గొంటూ ఉన్నత పదవులు పొందాలని కోరారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నీ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్ జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28
చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డు కింగ్స్ హాస్పిటల్ ఎదురుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నీ ఏర్పాటు చేయడం జరిగినది. మున్సిపల్చైర్మన్ వెన్ రెడ్డి రాజు గారి చేతుల మీదుగా ప్రారంభించారు. కాలనీలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేసి 24 గంటలు కాలనీ ప్రజలకు విద్యుత్ అందించే విధంగా చర్యలు చేపట్టారు.
ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏ ఈ సతీష్, నాయకులు కానుగుల వెంకటయ్య, ఎం డి ఖలీల్, ఆవుల యేసు,యేజాసు, చిలువేరు శ్రీశైలం, వీరమల యాదయ్య, చెవ్వగొని వెంకటేష్, డాక్టర్ కాటమరాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన, మెడికల్ క్యాంప్ కార్యక్రమాల్లో పాల్గొన్న డిసిపి పద్మజ ఐపీఎస్.





మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ నేరేడుమెట్ అక్టోబర్ 28:
పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం, మల్కాజిగిరి నియోజకవర్గం, నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో లయన్స్ క్లబ్ భాగ్యనగర్, గ్రీన్ సిటీ, సన్ సీడ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం శిబరం, మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.వి పద్మజ ఐపీఎస్, డి సి పి మల్కాజిగిరి జోన్ , మహేష్ కుమార్ గౌడ్, ఏ సి పి కుషాయిగూడ డివిజన్ హాజరయ్యారు. అనంతరం రక్తదానం చేసిన పోలీస్ సిబ్బందికి, ఇతరులకు డిసిపి పద్మజ ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ నేరేడ్మెట్ సందీప్ కుమార్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది, లైన్స్ క్లబ్ సభ్యులు లయన్ సురేష్ కుమార్, లయన్ జ్యోతిర్మాయ,చారి, డెంటల్ డాక్టర్ హేమత్,సన్ సీడ్ హాస్పిటల్ డాక్టర్ అన్వేష్ వారి ఆసుపత్రి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మంచికల్లులో ఘర్షణ

జనసముద్రం అక్టోబర్ 28.రెంటచింతల.
మండలంలోని మంచికల్లులో శనివారం రాత్రి ప్రహరీగోడ వివాదంలో ఘర్షణ జరిగింది. మాజీ సర్పంచి పిల్లి నాగేశ్వరరావుకు అదే సామాజిక వర్గానికి చెందిన మేకల విజయ్ కుమార్కు వివాదం ఉంది. ఇరువురి ఇళ్ల మధ్య ఉన్న ప్రహరీగోడను విజయ్కుమార్ వర్గీయులు కూల్చారు. ఆ వివాదంలో ఇరువర్గాలు కర్రలతో కొట్టుకున్నారు.
పిల్లి నాగేశ్వరరావు మరో నల్గురికి గాయాలైనాయి. వెంటనే గుంటూరు వైద్యశాలకు తరలించారు. నాగేశ్వరరావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగార్జున తెలిపారు.

# ఐ ఎన్ టీ సి కార్యాలయం లో బిల్డింగ్ వర్కర్స్ పెయింటింగ్ వర్కర్స్ ఐ ఎన్ టీ సి లో చేరికలు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28
( ఆర్సి రిపోర్టర్ అల్వాల రవికుమార్)

హుజూర్నగర్ టౌన్ ఐఎన్టీయూసీ కార్యాలయం, ఈరోజు వివిధ యూనియన్లకు చెందిన బిల్డింగ్ వర్కర్స్ (పెయింటింగ్,)ఐ ఎన్ టి యు సి లో చేరిక, హుజూర్నగర్ పట్టణానికి చెందిన పెయింటింగ్ వర్కర్స్, కాంగ్రెస్ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి నాయకత్వన, ఐఎన్టీయూసీలోకి చేర్చుకుంటూ రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ వారికి ఐఎన్టియుసి కండువాలు కప్పి ఆహ్వానించినారు.



ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ బోర్డులో గత 2011 నుంచి అమలవుతున్న అన్ని పథకాలను, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సవరణ లు లేకుండా, పకడ్బందీగా అమలు చేయాలని, అదేవిధంగా లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు అలసత్వం లేకుండా ఆన్లైన్ సేవలను త్వరిత గతిన స్పీడ్ అప్ చేయాలని కోరినారు, హుజూర్నగర్ నియోజకవర్గంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారు కార్మికులు కర్షకుల కొరకు, యువత కొరకు, నూతన ఇండ్ల నిర్మాణం ఐటిఐ కాలేజీ స్కిల్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్లను ఏర్పాటు చేసి, ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్నారని, నాగన్న తెలిపినారు, యూనియన్ చేరిన నాయకులు, ఎస్ వీరయ్య ,బాబా, నాగేశ్వరరావు తోబాటు, సభ్యులు చేరినారు,

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ intuc అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, జిల్లా నాయకులు చింతకాయల రాము ముదిరాజ్, ఎస్.కె అనీఫ్ తదితరులు పాల్గొన్నారు,

# కుంతీదేవి అమ్మవారి మహోత్సవాలు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం(ప్రతినిధి) ద్వారకాతిరుమల,అక్టోబర్ 28: ద్వారకాతిరుమల గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ ఎస్సీ కాలనీ వద్ద ఎస్సీ కాలనీ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ గొంతెనమ్మ అమ్మవారి మహొత్సవాల్లో భాగంగా 21 రోజులు విశేషంగా పసుపు కుంకుమలు దీప నైవేద్యాలు అందుకున్న అమ్మవారు భారీ ఊరేగింపుగా ద్వారకాతిరుమల గ్రామ పురవీధుల్లో దర్శన భాగ్యాన్ని అందిస్తూఅంబేద్కర్ సేవ కమిటీ సభ్యుల ఎస్సీ కాలనీ ప్రజలఆధ్వర్యంలో

శ్రీ గొంతెనమ్మ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు . భారీ ఊరేగింపు కార్యక్రమంలో వివిధ రకాల వేషధారణలు, మేళ తాళాలు, వివిధ రకాల పుష్పాలతో కళా సుందరంగా అమ్మవారి అనుగ్రహంగ్రామ ప్రజల మన్నలను పొందే విధంగా అలంకరించి ద్వారకాతిరుమల గ్రామంలో కన్నులు విందుగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించిన





కమిటీ సభ్యులు. ఎస్సీ కాలనీ ప్రజలు

ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమలలో వివిధ పార్టీలకు సంబంధించిననేతలు ద్వారకాతిరు మలమండలగ్రామ శ్రీకుంతీదేవి అమ్మవారిభక్తులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

# గోవిందాపురం గ్రామంలో హెచ్ ఐ వి మీద అవగాహన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ ,పినపాక, అక్టోబర్ 28.

తెలంగాణ గవర్నమెంట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ది గాడ్ తెరిసా మహిళా మండలి సంస్థ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, గోవిందపురం గ్రామం నందు హెచ్ఐవి మీద అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి వచ్చే మార్గాలు మరియు నివారణ మార్గాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ మేనేజర్ వట్టి సాగర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ హెచ్ఐవి అనేది నాలుగు మార్గాల ద్వారా వస్తుందని హెచ్ఐవి సోకిన వాళ్ళతో కండోమ్ లేకుండా సెక్స్ చేయటం , హెచ్ఐవి ఉన్న వ్యక్తి వాడిన సూదులు వాడడం , హెచ్ఐవి ఉన్న తల్లి నుంచి బిడ్డకి, హెచ్ఐవి వచ్చిన వాళ్ళ రక్తం ఎక్కించుకోవడం ద్వారా వస్తుందని,



అలాగే హెచ్ఐవి ఉన్న వాళ్ల మీద వివక్ష చూపించకూడదని చూపుతే 2017 యాక్ట్ ప్రకారం చట్టరీత్యాలు తీసుకుంటారని, ఏదైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1097 కి ఫోన్ చేసి సలహాలు ,సూచనలు తీసుకోవచ్చన్నారు. మీ వివరాలు కూడా చాలా గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక హెల్త్ వర్కర్ జి కల్పనా కుమారి ,ప్రభావతి, ఆశ వర్కర్ సుశీల పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు.



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28

మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధం పల్లి గ్రామంలో పొంగులేటి శీను అన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

రెవెన్యూశాఖ,సమాచార శాఖ మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు బయ్యారం మండలం గంధంపల్లి లో మహిళ విభాగం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు గుర్రం అన్నపూర్ణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వడ్లమూడి సురేష్ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వడ్లమూడి సురేష్ మాట్లాడుతూ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు అవరోదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కారు పోతుల రామ్మూర్తి మండల అధ్యక్షుడు బొమ్మ గంటి రాంబాబు,మాజీ వార్డ్ నెంబర్ చల్ల సురేష్, పుల్లూరి బాలరాజు, గట్టు శ్రీను, భూక్య బాలకృష్ణ,ఉన్నాం రామయ్య, పసుపులేటి సతీష్, బోడ సాయి, లింగోజి, కొండ సంతోష్, గుర్రం శీను గారు, పసుపులేటి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జననేత మంత్రి “ పొంగులేటి “ జన్మదిన వేడుకలు.

## - 59వ జన్మదినానికి 59 కిలోల కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు.

జనసముద్రం న్యూస్ ,పినపాక, అక్టోబర్ 28.

పినపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సీతంపేట ,చింతల బయ్యారం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో పొంగులేటి 59వ జన్మదినం సందర్భంగా 59 కిలోల భారీ కేకును పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీరాభిమాని ఉడుముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి ప్రజాకర్షణ, బలమున్న జన నేత అని, ఆయన సారధ్యంలో రాష్ట్రం లోని ప్రజలు సుఖ,





సంతోషాలతో ఉండాలని, అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, తోలెం కళ్యాణి, గీద సాయిబాబు, కే లింగారెడ్డి, ఆరె నవీన్, బండారు సాంబశివరావు, ఎన్. శ్రీను, ఉడుముల రవీందర్ రెడ్డి, కొరసా కృష్ణంరాజు ,పి. మల్లయ్య కొండేరు పుల్లయ్య, తోలెం అర్జున్, యాలం బుచ్చిబాబు, గంగిరెడ్డి సతీష్ రెడ్డి, స్థానికమ్ము శ్రీనివాసరెడ్డి , కొండేరు సందీప్, పడిగా బద్రి, చీమల రమేష్ , కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగిన అగ్రిగోల్డ్ కస్టమర్స్ & ఏజెంట్స్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా

జనసముద్రంన్యూస్, విజయవాడ,అక్టోబర్28.

విజయవాడ ధర్నా చౌక్ లో అగ్రిగోల్డ్ కస్టమర్స్ &ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ ధర్నా కు మాజీ మంత్రివర్యులు శ్రీ వడ్డే శోభనాద్రిశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ , సిపిఎం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, సిపిఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు తమ మద్దతును తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమం లో వివిధ జిల్లాల నుంచి వచ్చిన అగ్రిగోల్డ్ ఏజెంట్లు, బాధితులు



తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకై 2000 కోట్లు తక్షణమే నిధులు కేటాయించాలి:ఎం రమేష్ బాబు సిపిఐ



దొనకొండ అక్టోబర్ 28 జనసముద్రంన్యూస్:

స్థానికమండలకేంద్రంలోతహసిల్దార్కార్యాలయంలోసోమ వారం తహసిల్దార్ రమాదేవికి వినతి పత్రాన్ని అందజేశారు.వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకై 2000 కోట్లు తక్షణమే నిధులు విడుదల చేయాలని సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్ట్ శంకుస్థాపన జరిగి 30 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పూర్తి కాకపోవడం పాలకులకు జిల్లా మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం తుది దశకు చేరిందని వెంటనే 2000 కోట్లు నిధులు కేటాయించి, ప్రాజెక్ట్ బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి ముంపు గ్రామాలను ఖాళీ చేయించి ప్రాజెక్టులో నీరు నింపాలని ఆయన కోరారు. సిపిఐ విజ్ఞప్తి మేరకు రాష్ట్రమంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు సందర్శనకు రావటం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పశ్చిమ ప్రకాశం వరప్రదాయని అయినా వెలుగొండను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దొనకొండ మండల కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో కెనాల్స్ ను తవ్వి చిన్న కాలువల ద్వారా నీటిని దిగువకు విడుదల చేసే విధంగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. అనంతరం

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, సిపిఐ దర్శన్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కూరేటి బాలయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామాంజి,సిపిఐదొనకొండ నాయకులు బి.మరియదాసు, సిహెచ్ లక్ష్మీదేవి, ఏసులు, కందుల పెద్ద బాలయ్య, బెజవాడ మున్సలయ్య, పదరా పెద్ద వెంకటయ్య, బెజవాడ అంకయ్య, సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణా స్టేట్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా సద్ది వెంకట్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.28,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ :

భువనగిరి పట్టణానికి చెందిన సద్ది వెంకటరెడ్డిని తెలంగాణ స్టేట్ టెన్నిస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇటీవల జరిగిన సికింద్రాబాద్లోని ఆశ్రాణీ హోటల్లో రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.రామన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.అనంతరం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సద్ది వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ రామన్,ప్రధాన కార్యదర్శి నారాయణదాసు,
ఉపాధ్యక్షులు అశోక్ కుమార్,వివిధ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఆర్.కె.వి. ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.28)

జనసముద్రం న్యూస్ ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయం ఉపాధ్యాయులు జూకంటి సిద్ధులు,కడారి పరమేశ్వరిలకు యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా జిల్లా స్థాయి అవార్డులు ప్రకటించనైనది.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు యాదగిరి గుట్ట,మైలార్ గూడెం సాయి శివ ఫంక్షన్



హాల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మధుసూదన్ మాట్లాడుతూ వృత్తులన్నింటిలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని,దేశ భవిష్యత్తును ఉజ్వలమైన స్థితికి తీసుకెళ్ళేది ఉపాధ్యాయులేనంటు, అంకిత భావంతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నఉత్తమఉపాధ్యయులందరినిఅభినందించి అవార్డులందజేసారు. జిల్లా అధ్యక్షులు ఇ.అచ్చయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.రమేశ్ రావు,రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెంట్ పల్లె వినయ్ కుమార్,గొట్టిపర్తి భాస్కర్, స్టేట్ అడ్వైజర్స్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, బండిరాజుల శంకర్,చిర్ర ఉపేందర్ రెడ్డి,ఈ.శ్రీనివాస్ రెడ్డి,ఐ.రాంరెడ్డి,కృష్ణం రాజు,జయలక్ష్మి,ధనాప్రెడ్డి,మరియన్న,మహేందర్తదితరులుపాల్గొన్నారు.

# కీసర గ్రామంలో ఘనంగా బోనాల పండుగ



జనసముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి కీసర మండలం కీసర గ్రామంలో గత సంవత్సరంలో బొడ్రాయి ప్రతిష్టాపన చేసి బోనాలు ఉత్సవం చేయడం జరిగినది ఈ మాసంలో కావున మూడు సంవత్సరాల వరకు ఇదే మాసంలో వెళ్ళవలసి ఉన్నందున ఆదివారం రోజున భక్తిశ్రద్ధలతో బొడ్రాయి పూజలు చేసి బంగారు మైసమ్మకు,నల్ల పోచమ్మకు,వివిధ గ్రామాల దేవతలకు ఉత్సవంగా బోనాలు చేసి అమ్మ వాళ్లకు నైవేద్యం సమర్పించిన అయినది

# ఊట్లపల్లి గ్రామంలో ఘనంగా శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

జనసముద్రం న్యూస్ అశ్వరావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు బాణసంచా కాల్చి కేకుకట్చేసిఅభినందనలుతెలిపారు.



అటు పిమ్మట శ్రీనివాస్ రెడ్డి అభిమానులు పంచాయతీ పరిధిలో కోలాహలం సృష్టించారు. ఆయన అభిమానులు మనసా వాచా అభినందనలు తెలియజేస్తూ, ఆనందాలు వెల్లువిరిచేలా పుట్టినరోజును జరుపుకోవడం మహాభాగ్యంగా తమ సంతోషాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఊట్లపల్లి గ్రామపంచాయతీ ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు జోషి, రామకృష్ణ,దుర్గారావు, సత్యనారాయణ, సాంబశివరావు, నవీన్, వాసు, మస్తాను, రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల సందర్శన





జనసముద్రం న్యూస్,అక్టోబర్ 28 భీమారం:

భీమారం మండలంలోని రెడ్డిపల్లి దాంపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను భీమారం ఎంపీడీవో మధుసూదన్ తనిఖీ చేశారు ఎంపీడీవో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని అలాగే గ్రామంలోని పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని అధికారులకు సూచించారు వారి వెంట ఉపాధి హామీ ఎపిఓ జీనత్ ఈసీ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## మధిర లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు స్థానిక నాయకులతో కలిసి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు డా.కోట రాంబాబు.





జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర 28,
మధిర లోని అంబేద్కర్ సెంటర్ నందు తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ ప్రియతమ నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను డా.కోట రాంబాబు, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, దేవిసెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, కటికల సీతారామి రెడ్డి, యఱ్ఱగుంట రమేష్, చెరుకూరి నాగార్జున మరియు స్థానిక నాయకులతో కలిసి కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కీలక పాత్ర పోషించి రాష్ట్ర వ్యాప్తంగా అశేష జనాదరణ కలిగిన నాయకుడిగా ప్రతి ఒక్కరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు అని, రాబోయే రోజుల్లో వారికి మరెన్నో పదవులు రావాలని కోరారు. అనంతరం కేవిఆర్ హాస్పిటల్ నందు తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి డా.కోట రాంబాబు మరియు ఐలూరి వెంకటేశ్వరరెడ్డి మరియు పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు......
ఈ కార్యక్రమంలో అమరవాది సత్యనారాయణ రెడ్డి, శీలం వెంకట్రామి రెడ్డి, బుర్రా వెంకటనారాయణ, ఐలూరి జనార్ధన్ రెడ్డి, కపిలవాయి సత్యనారాయణ రాజు, గోళ్ళ ఉద్ధండయ్య మరియు వివిధ గ్రామాల పొంగులేటి అభిమాన ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహసభ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.28,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
యదాద్రి భువనగిరి ఆర్యవైశ్య మహసభ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల కాలానికి గాను జిల్లాలోని అన్నీ మండలాలఆర్యవైశ్య మహాసభల కలయికలో నూతనంగా జిల్లా అధ్యక్షునిగా మల్లగారి శ్రీనివాస్ తో పాటు ఎన్నిక కాబడిన నూతన జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారం సోమవారం రోజున సురేంద్రపురిలోని వాసవి సత్రంలో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఆర్యవైశ్య మహసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు పాల్గోన్నారు.

## కంగ్టి లో కుక్కల బెడద నుంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి చేసిన కేవీపీఏస్ మండల అధ్యక్షుడు హెచ్. దాస్



కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28:
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజక వర్గం కంగ్టి మండల కేంద్రంలో ప్రజలపైన కుక్కలు, పందుల బెడదా నుండి ప్రజలను కాపాడాలని కోరుట గురించి,
తమరితో మనవి చేయునది ఏమనగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని చుట్టుపక్కల గ్రామాలతో పాటు కంగ్టి గ్రామంలో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ చిన్నారులు మొదలుకొని పెద్దవారి వరకు ముక్కుమడిగా దాడి చేస్తున్నాయి. గ్రామంలో తిరుగాలంటే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామంలో కంతి, సుదర్శన్ అనే వ్యక్తిని అలాగే ఇద్దరు చిన్నపిల్లలపైన కుక్కలు ముక్కుమడిగా వచ్చి గుంపుగూడి దాడి చేసి కాటు వేస్తున్నాయి. ఇంటి నుండి బయట తిరగాలంటే ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. అలాగే గ్రామంలో పందుల బెడదా ఉంది పందులు ఇండ్ల పక్కన చేరి మురికి చేస్తుండటంతో ప్రజలు అనారోగ్యలకు గురవుతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య, వీధిలైట్లసమస్య కూడా ఉంది. ఇప్పటికే ఈ సమస్యలపై గ్రామ పంచాయతీ అధికారి ఇన్చార్జ్ ఎంపీఓ గారికి సమస్యను పరిష్కరించమని చెప్పడం జరిగింది. అలాగే మండల అధికారుల దృష్టికి తీసుకెళ్తే సమస్యను పరిష్కరిస్తామని చెప్పి ఇప్పటివరకు పట్టించుకోవడం లేదు. కావున దయచేసి కుక్కల దాడి నుండి పందుల బెడద నుండి ప్రజల ప్రాణం కాపాడాలని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కంగ్టి మండల కమిటీ తరఫున, అలాగే కంగ్టి గ్రామ ప్రజల తరఫున కోరురు అందుకు కలెక్టర్ స్పందించి గ్రామంలో గ్రామసభ నిర్వహించి కుక్కల మరియు పందుల నివారణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వ్యాపారుల వద్ద పనిచేసే వర్కర్లకు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి : కర్నే బాబురావు



- లేబర్ ఇన స్పెక్టర్ బి. నాగరాజు కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు.

జన సముద్రం న్యూస్ ,మణుగూరు, అక్టోబర్ 28.
మణుగూరు ప్రాంతంలో వివిధ షాపింగ్ మాల్స్ వాణిజ్య వ్యాపారులు కారా?నాలలో పనిచేస్తున్న వర్కర్లకు పనివేళల్లో వారాంతపు సెలవు ,జీవో ప్రకారం కనీస వేతనం, చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని కోరుతూ మణుగూరు కార్మిక శాఖ అధికారి బి నాగరాజు కి వినతిపత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు పట్టణంలో వివిధ షాపింగ్ మాల్స్, వాణిజ్య మరియు వ్యాపారుల వద్ద షో రూమ్ లలో పనిచేసే వర్కర్లకు కార్మిక చట్టాల నిబంధనల ప్రకారం పని వేళలు అమలు కావడం లేదనీ, రోజుకి 10 లేదా 12 గంటలు పని చేయించుకోవడమే కాకుండా ,ఆదివారం మరియు రాష్ట్ర , జాతీయ సెలవు దినాలలో కూడా వీరితో పని చేయించుకుంటున్నారని మహిళల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదని ,పట్టణంలో అన్ని రకాల షాపులలో పని వేళలు అమలు చేయించాలని, నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. భీమా పథకాలు కూడా వర్తింపచేయాలని ఆ వినతి పత్రంలో కోరినట్లు కర్నే బాబురావు తెలిపారు.

## పొన్నం కరీంనగర్ కు ఎమ్మెల్యే.. నా.. లేక హుస్నాబాద్ కా

- హుస్నాబాద్ నాయకులపై చిన్నచూపు.. కరీంనగర్ నేతలకు ప్రాధాన్యత ఎలా..
- హుస్నాబాద్ లో మాతా శిశు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి.. గౌరవెల్లి కాలువల నిర్మాణం పై దృష్టి సారించాలి
- గౌరవెల్లి ముంపు రైతులకు ఎకరాకు 30లక్షల ఇస్తానన్న హామీ ఏమైంది..
- పక్క మండలాల రైతులకు ఓన్యాయం.. చిగురుమామిడి మండల రైతులకు 11లక్షలు ఎలా
- హుస్నాబాద్ కొత్తపల్లి రహదారిని మూల మలుపులు లేకుండా సరిచేయండి
- ధాన్యం కొనుగోలు మందకుండుగా కొనసాగడం దురదృష్టకరం రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ డిమాండ్



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్28:
మంత్రి పొన్నం గెలిచింది.. హుస్నాబాద్ నియోజకవర్గం నుంచా లేక కరీంనగర్ నుండా అనేది అర్థం కాక ప్రజలు అపోహ పడుతున్నారని, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల నుంచి, వారి కాంగ్రెస్ నాయకుల నుంచి కూడా ఒక నానుడిలా మాట వినిపిస్తుందని, కరీంనగర్ లో గెలిచినట్లు మంత్రి అపోహ పడుతున్నారని,హుస్నాబాద్ లో గెలిచినట్లు కనిపించడం లేదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎద్దేవ చేశారు.సోమవారం చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడారు. కరీంనగర్ వాళ్లను హుస్నాబాద్ కు పదే పదే రప్పించి ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. కరీంనగర్లో గెలిచిన ఎమ్మెల్యేలా మాట్లాడవద్దని, హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి గెలిచిన పొన్నం హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ పాటుపడాలని హితువు పలికారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా ప్రయోజనాల కోసం ఇంకా ప్రారంభించాల్సినటువంటి నాలుగైదు కార్యక్రమాలు ఉండగా వాటిపై ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు.హుస్నాబాద్ లో మాతా శిశు కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేలా వరి తగతిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈప్రాంత వాసులకు వెసులుబాటు కల్పించేలా మాతా శిశు కేంద్రం చాలా కీలకమైనదని చెప్పారు.
హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన పొన్న ప్రభాకర్,మంత్రి కావడంతో మొదటిసారి నియోజకవర్గానికి మంత్రి పదవి వరించడంతో ఎంతో బలంగా హుస్నాబాద్ అభివృద్ధి చెందుతుందని ఆశించినప్పటికీ,గడచిన 10నెలల కాలంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని చెప్పారు. హుస్నాబాద్ మెట్ట ప్రాంత వరప్రదాయిని అయిన గౌరవెల్లి ప్రాజెక్టు కాలువను నిర్మాణం కోసం సర్వే చేయడం జరిగిందని గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ అయిందని, ఇందులో భూమిని కోల్పోతున్న రైతాంగానికి ఎకరాకు కేవలం 11లక్షల రూపాయలు మాత్రమే ఇస్తారని ప్రచారం జరుగుతోందని, ఆనాడు గౌరవెల్లి ప్రాజెక్టు రైతులను ఉద్దేశించి మాట్లాడిన ప్రస్తుత మంత్రి పొన్న ప్రభాకర్ ఎకరాకు 30లక్షలు ఇప్పిస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ హామీ అమలు కాకపోతుండడంతో ఆనాడు ఓట్ల కోసమా లేక మెప్పుకోసమాఅనేఅనుమానాలుతలెత్తుతున్నాయన్నా రు. ముంపు గ్రామాల రైతాంగానికి నాడు ఇచ్చినటువంటి హామీ నెరవేర్చడం లేదని 18 ఏళ్లు నిండిన యువతులకు, యువకులకు ఇస్తామన్న పరిహారం హామీ ఏమైందని, ఇతరత్రా సదుపాయాల కోసం విడుదల చేయిస్తామన్న నిధుల హామీ ఎందుకు విస్మరించినట్లు స్పష్టం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు.పక్క మండలాల్లో ఏవిధంగానైతే ఎకరాకు 30లక్షల రూపాయలు ఇప్పిస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారని, చిగురు మామిడి మండల రైతాంగానికి సైతం ఎకరాకు 30 లక్షల రూపాయలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. చిగురు మామిడి మండల రైతులు ఏం పాపం చేశారని పరిహారం ఇప్పించడంలో ఎందుకు చిన్నచూపు చూస్తున్నారని దుయ్యబట్టారు.ప్రభుత్వం ద్వారా ఇంతే వస్తుందని ప్రజలకు స్పష్టత నివ్వాలని చెప్పారు.ఎమ్మెల్యేగా గెలిచే వరకు ఓ మాట ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా అయ్యాక మరో మాట మాట్లాడడం సరికాదని విమర్శించారు.గౌరవెల్లి వరద కాలువ సర్వే పూర్తి చేయించి పనులు త్వరగా పూర్తి చేయించాలని కోరారు.గౌరవెల్లి లో ఎమ్మెల్యే కాకముందు పలుమార్లు పర్యటించిన మంత్రి పున్నం ఆనాడు గుడాటిపల్లి సర్పంచ్ గా ఉన్నటువంటి వ్యక్తి కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి వ్యక్తి అని ఆనాడు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అప్పుడున్న పరిస్థితుల్లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయించిన మంత్రి పలుమార్లు ప్రాజెక్టు నిర్మాణానికి ఆటంకాలు ఎదురయ్యేట్లు ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు.మంత్రి పొన్నం నాడు ప్రోత్సాహించి కేసు వేయించినటువంటి రైతులకు ఆనాడి ఇచ్చినటువంటి హామీని ఎందుకు నెరవేర్చలేక పోతున్నారని ప్రశ్నించారు.సింగరాయ ప్రాజెక్టుతో పాటు అనేక చిన్నపాటి ప్రాజెక్టులకు కాలువల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గౌరవెల్లి ప్రాజెక్టు నిండితేనే హుస్నాబాద్ మెట్ట ప్రాంత రైతుల మోములో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని,భూగర్భజలాలుపెరుగుతాయని,రైత ులు మూడు పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నిర్మించే నాలుగు వరసల రహదారిలో చాలావరకు మూలమలుపులు ప్రమాదకరంగా మారాయని వాటిని సరిదిద్దే అవసరం ఎంతైనా ఉందన్నారు.వంకర టింకర మూల మలుపులతో ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోతున్న దుస్థితి నెలకొందని ఈ విజ్ఞప్తిని సైతం దృష్టిలో పెట్టుకొని రహదారి నిర్మాణం సాఫీగా జరిగేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వంకర టింకర మూలమలుపులతో ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోతున్న దుస్థితి నెలకొందని ఈ విజ్ఞప్తిని సైతం దృష్టిలో పెట్టుకొని రహదారి నిర్మాణం సాఫీగా జరిగేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రోజులు గడుస్తున్నప్పటికీ కూడా కనీసం ఒక లారీ ధాన్యం సేకరించి మిల్లులకు పంపించిన దాఖలాలు కనిపించడం లేదని,రైతులను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. పచ్చివడ్లతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు మందకొండ గా జరుగుతున్నాయని వేగవంతంగా జరిగే రైతుల విక్రయించిన ధాన్యానికి డబ్బులను త్వరితగతిన అందించేట్లు చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిగురుమాడి మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బొంపెల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు

జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 28
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
పెద్దపల్లి జిల్లా , మండలంలోని గ్రామం బొంపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం రోజు పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.స్వప్న రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా సెల్ ఫోన్లలో జరిగే అనర్ధాలను పసిగట్టి వాటికి దూరంగా ఉంటే అలాగే సైబర్ క్రైమ్ నేరస్తుల నుండి మనల్ని మనము కాపాడుకోవచ్చని ఎవరైనా డబ్బులు గనుక ఆన్లైన్ ద్వారా మోసపోయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 నేరం జరిగిన అరగంటలోపు పై నెంబర్ కు కాల్ చేసినట్లయితే పోలీసు వారు ఆ డబ్బును సైబర్ క్రైమ్ ద్వారా మీకు అందేలా చేస్తారు. అలాగే గ్రామంలో ఉన్న యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా చూసుకోవాలని మన పిల్లల్ని కూడా మనము ఒక







గంట జాగ్రత్తగా కనిపెట్టాలని ఎందుకంటే కరోనా కాలం నుండి విద్యార్థులకు సెల్ ఫోన్లలో చదువుకొనుడు ఎక్కువైనందువల్ల వారు చెడు ప్రభావాలకు లోను గాకుండా తల్లిదండ్రులు వారిని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే వ్యవసాయ చట్టాల గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తలు కూడా చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే జాతీయ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ వారు ఏర్పాటు చేసినటువంటి 15100 ఈ నంబరు న్యాయ సహాయం కావాలనుకున్న వారు ఈ నెంబర్ కు కాల్ చేసి లేదా పెద్దపల్లి రంగంపల్లి లో ఉన్న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలను పొందవచ్చునని తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె.స్వప్న రాణి ( పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి) , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు.శ్రీనివాస్, లోక అదాలత్ మెంబర్ టి.హనుమాన్ సింగ్ , కె.సంకీర్తన, లీగల్ సభ్యులు శరత్ , ఇతర న్యాయవాదులు,పంచాయతీ సెక్రెటరీ సంపత్, గ్రామ ప్రజలు హాజరైనారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి:ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ

కరీంనగర్(జనసముద్రం న్యూస్):
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కరీంనగర్ లోని ఆయన నివాసం వద్ద, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఐదేళ్ల నుండి పెండింగ్లో ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ 6500 పైగా పెండింగ్ లో ఉన్నాయి వాటిని విడుదల చేయకపోవడం వల్ల వారి సర్టిఫికెట్ కోసం ప్రైవేట్ యజమాన్యాలకు డబ్బులు కట్టి వారే తమ సర్టిఫికెట్స్ తీసుకొని వస్తున్నారు. పై చదువులకు వెళ్ళలేని పరిస్థితి ఉంది . కావున తక్షణమే పెండింగ్ ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరుతున్నాం అని వారు అన్నారు. అదేవిధంగా విద్యార్థులు చదువులకు





దూరం అవుతున్న పరిస్థితి నెలకొంది అని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యారంగాన్ని పట్టించుకోవాలని మరియు జిల్లా వ్యాప్తంగా సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకొని వాటిని పరిష్కారం చేసే విధంగా పనిచేయాలని కోరడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యల మీద ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం రేపు కలెక్టరేట్ కార్యాలయం ముందు ఒక్కరోజు ఫీజు దీక్ష పేరుతో నిరసన కార్యక్రమం ఉంటుందని దానిని విద్యార్థిని విద్యార్థులుపాల్గోని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని ఆయన అన్నారు..
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు తిప్పరపురోహిత్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు ఇషాక్, ఉపాధ్యక్షులు ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నడకతో బీపీ పరార్



మారుతున్న జీవనశైలి, పని ఒత్తిడి, ఆహారపు అలవాట్లు నడివయసు రాకముందే బీపీకి గురయ్యేలా చేస్తున్నాయి. వయసుతో నిమిత్తం లేకుండా హైబీపీ, లోబీపీతో సతమతమవుతున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. బీపీ కారణంగా హృద్రోగానికీ చేరువ అవుతున్నారు. అయితే, రక్తపోటు నియంత్రణకు వ్యాయామానికి మించిన మందులేదని వైద్యుల సలహా. అలాగని భారీ కసరత్తులు చేయాల్సిన పనిలేదు. రోజూ 45 నిమిషాలపాటు వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ లాంటి సాధారణ శారీరక శ్రమతో రక్తపోటు నియంత్రణలో ఉంటుందని చెబుతున్నారు. మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురైనప్పుడు రక్తపోటు పట్టుతప్పుతుంది. అలాకావొద్దంటే మానసికంగా ప్రశాంతంగా ఉండటానికి ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకోసం ఉదయం నడక మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో వ్యాహ్యాళికి వెళ్లొస్తే.. బీపీ నార్మల్ అవుతుంది. ఆరోగ్యమూ కుదుటపడుతుంది. స్మోకింగ్, మద్యపానం లాంటి దురభ్యాసాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. జంక్‌ఫుడ్, ప్యాకేజ్ ఫుడ్‌లో ఉప్పు శాతం ఎక్కువ. కాలక్షేపానికి వాటి మీద పడితే.. రక్తపోటు ముదిరి గుండెకు చేటు కలుగుతుంది. అందుకే, జంక్‌ఫుడ్ జంక్షన్‌లో తచ్చాడకుండా.. ఇంటివంటపై మనసు పారేసుకుంటే బీపీ అదుపులో ఉంటుంది. ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది.





# కొరియన్.. మెరిసెన్..

**ఇవే ఇప్పుడు ఇండియాలో ట్రెండింగ్!!**

కొరియన్ ఇప్పుడు ఇండియాలో ట్రెండింగ్. బ్యూటీ, హెల్త్ టిప్స్, డ్రెస్సింగ్ స్టయిల్ అన్నిటా అక్కడి పద్ధతుల్ని మన వాళ్లు ఆచరిస్తున్నారు. ఇక, నగలు మాత్రం మడికట్టుకుంటాయా. తమ సౌందర్యాన్ని ఎవరైనా సరే ఆస్వాదించవచ్చని అమాంతంగా వచ్చి ఇక్కడ వాలిపోతున్నాయి. అందుకే నగల మోడళ్లలోనూ కొరియనే ఫ్యాషన్!మన ఆభరణాల్లో నవరత్నాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లే, కొరియాలో అమెథిస్ట్, వైట్ జేడ్, గ్రీన్ జేడ్, స్మోకీ టోపాజ్‌లాంటివి విలువైన రత్నాలకు విలువిస్తారు. అమెథిస్ట్ కొరియన్లలో అత్యంత ప్రాచుర్యం పొందిన రాయి. ఇది మానసిక, శారీరక ప్రయోజనాలను అందిస్తుందని నమ్ముతారు. తెలుపు, ఆకుపచ్చ జేడ్‌లను ధరించడం ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. అందమైన నగల్లో స్మోకీ టోపాజ్‌కి ప్రాధాన్యం ఎక్కువ. కొరియన్ జువెలరీ బంగారం, వెండితో తయారైనప్పటికీ వాటిలో రాళ్లు, వజ్రాలు, ముత్యాలు, ఎనామిల్ మెరుపుల మేళవింపు ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇవి సాధారణ నగలకంటే మరింత అందంగా మెరిసిపోతాయి. నోరిగే సంప్రదాయ కొరియన్ జువెలరీలో అధిక ప్రాచుర్యం పొందిన ఆభరణాలు నోరిగే, బిన్యో‌ను. ఈ ఆభరణాలను బంగారం, వెండి లోహాలకు పట్టు దారాలు జోడించి తయారు చేస్తారు. ప్రకృతి, దైనందిన జీవితం ప్రేరణగా వీటిని రూపొందిస్తారు. అందుకే ఈ తరహా నగల్లో పువ్వులు, ఆకులకు ప్రాధాన్యం ఎక్కువ. కొరియన్ ఆభరణాలకు జోడించే పొడవాటి టాజిల్స్ కూడా ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయి. వీటిని ధరించడం వల్ల సంపద, శాశ్వత యవ్వనం, అదృష్టం కలుగుతాయని నమ్ముతారు కొరియన్లు. ఇప్పుడు ఈ నగలు మనదగ్గరా టాప్‌లో ఉన్నాయి. ఆన్‌లైన్‌తో పాటు ప్రముఖ జువెలరీ షాపుల్లోనూ కొరియన్ స్టోర్స్ పేరుతో ప్రత్యేకంగా ఈ నగలను విక్రయిస్తున్నారు. మరెందుకు ఆలస్యం..

## బీసీ కమిషన్ చైర్మన్ కు విన్నవించడానికి ఆదిలాబాద్ కు తరలివెళ్లిన జన్నారం బీసీ నాయకులు

ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 28,
(జన సముద్రం న్యూస్) జన్నారం:-

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంపు అంశముపై తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాల లక్ష్మి, సభ్య కార్యదర్శి బాల మాయా దేవి లతో కూడిన బృందం సోమవారం ఆదిలాబాద్ లో చేపడుతున్న బహిరంగ విచారణ కార్యక్రమంలో పాల్గోడానికీ వెళ్లారు. ఈ సందర్భంగా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కులాల వారి ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితుల్లో వెనుకబడిపోయిన బహుజన కులాల వారి సమస్యలను చైర్మన్, సభ్యుల దృష్టికి తీసుకురావడానికి జన్నారం మండల, వివిధ గ్రామాల నుండి బీసీ కులాల నాయకులు అనేక వాహనాలలో తరలి వెళ్ళారు. బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ కులాల వారికి 52 శాతం రిజర్వేషన్ కల్పించుటకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రములో ఏర్పడితే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించినందున అగ్ర కాంగ్రెస్ నాయకుల హామీని అనుసరించి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సభ్యులు బహుజనుల పట్ల ఉదారత ప్రదర్శించి స్థానిక సంస్థల్లో



జనాభా ఎంత ఉందో బీసీ కులాల వారికి రిజర్వేషన్ లు అంత మొత్తం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ సి కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నరసింహులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ మూల భాస్కర్ గౌడ్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, మున్నూరు కాపు సంఘం పవన్ కళ్యాణ్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, జన్నారం మండల పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షుడు ఎంబడి సత్తన్న, జన్నారం మండల మధిరాజ్ సంఘం అధ్యక్షుడు దండవేణి శ్రీధర్, సింగసాని సంతోష్ ముదిరాజ్, మండల బీసీ సంఘం ప్రచార కార్యదర్శి ఓడ్నాల మల్లేష్, హన్మాండ్ల శంకర్, పొనకల్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పొడేటి సతీష్, తెలంగాణ ముదిరాజ్ యువసేన రాష్ట్ర కార్యదర్శి ఐలవేణి నరసయ్య, తదితరులు, అధిక సంఖ్యలో బిసి నాయకులు తరలి వెళ్ళారు.

## టి ఎస్ సివి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షునిగా గజం శ్రావణ్ ని నియమిస్తూ నియామక పత్రానీ అందచేసిన టి ఎస్ సివి రాష్ట్ర అధ్యక్షుడు

చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా గ్రామము పుట్టపాక ,మండలం నారాయణపురం నివాసి గజం శ్రావణ్ నీ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు ప్రకటిస్తూ



నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది కాబట్టి గజం శ్రావణ్ ఈ సంస్థకు విశేషమైన సేవలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టి ఎస్ సి వి విస్తరించడం కోసం కృషి చేయాలన్నారు బాధ్యతలు స్వీకరించిన గజం శ్రావణ్ మాట్లాడుతూ నర్రి స్వామి,కి రాష్ట్ర కార్యాలయంలో లో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాకు టీఎస్ ఏవి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బాధ్యతలని అప్పగించినందుకు నర్రి స్వామి,కి హృదయపూర్వక ధన్యవాదాములు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు,దువ్వ నవీన్,అనిమల శ్రీరాము,ముసం చంద్రశేఖర్,రామ ప్రతిజ్ఞ చారి, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు సింగం కృష్ణ, శ్రీరామ్ నరసింహ,జగన్, రేవనపల్లి బుగ్గ రాములు,గజం శ్రవణ్,పల్లె వెంకట్ రెడ్డి,దోటీ రమేష్, బొల్లేపల్లి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ కార్యాలయమునకు కొత్త కమిషనర్ నియామకం





జనసముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి కీసర మండలం పోచంపల్లి మున్సిపల్ నుండి నాగారం మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై శ్రీ భాస్కర్ రెడ్డి గారు రావడం జరిగినది

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం తీసుకోవాలి.. వెనేక్కేపల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్ ప్రారంభోత్సవం..




సైదాపూర్(జనసముద్రంన్యూస్ ప్రతినిధి): రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని తాహాశీల్దార్ మంజుల,ఎంపీడీవో యాదగిరి తెలిపారు.కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెనేక్కేపల్లిలో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ టీ సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాహాశీల్దార్ మంజుల,ఎంపీడీఓ యాదగిరి, ఐకెపి ఏపీఎం కుమారస్వామిలు సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాల్ కు 2320రూపాయలు పొందాలని కోరారు.సన్నాలకు రూపాయలు 500బోనస్ ధర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ పీఎం కుమారస్వామి,చైర్ పర్సన్ పిట్టల శైలజ,వైస్ చైర్మన్ మాలతి, సెంటర్ ఇంచార్జ్ రంజిత్,సీసీలు రమేష్,శ్రీనివాస్,జమున, రాజేశ్వరి,వివో ఏలు రేణిశ్రీ, కనకలక్ష్మీ,అనిత,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram